ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419


# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తున్న కూటములు

- రెండు కూటములను సాగనంపండి
- కేరళ ప్రచారంలో రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



➤ 2వ పేజిలో..

THURSDAY 02ND APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 360 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 02 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 360 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# అమెజాన్‌పై దాడి

- అన్నంతపనీ చేసిన ఇరాన్.. అమెరికన్ టెక్ కంపెనీ లక్ష్యంగా క్షిపణులు
- బహ్రెయిన్‌లో డేటా సెంటర్ ధ్వంసం
- మస్క్ 'స్టార్ లింక్'నూ టార్గెట్ చేస్తామని హెచ్చరిక
- గల్ఫ్‌లోని వివిధ ప్రాంతాలపైనా దాడులు
- ఖతార్ తీరంలో చమురు ట్యాంకర్‌కు నిప్పు
- కువైట్ విమానాశ్రయంలో అంటుకున్న ఇంధన ట్యాంకులు.. ఇజ్రాయెల్‌పైనా దాడులు
- ఇరాన్, లెబనాన్‌పై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్
- ఇస్ఫహాన్ విమానాశ్రయంలో విధ్వంసం
- త్వరలో యుద్ధంలోకి సౌదీ, యూఏఈ!



దుబాయ్/వాషింగ్టన్/న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 (అక్షరం న్యూస్) అన్నట్టుగానే అమెరికా టెక్ కంపెనీలు, అమెరికన్ కంపెనీల భాగస్వామ్యమున్న గల్ఫ్ సంస్థలపై ఇరాన్ దాడులకు దిగింది. బుధవారం బహ్రెయిన్‌లోని అమెజాన్ క్లౌడ్ కంప్యూటింగ్ డేటా సెంటర్‌పైకి క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. భారీ పేలుళ్లతో డేటా సెంటర్‌కు మంటలు అంటుకున్నాయి. దీనితో ఈ సెంటర్ వేదికగా అందుతున్న అమెజాన్ క్లౌడ్ కంప్యూటింగ్ సేవలు నిలిచిపోయాయి. అయితే ఏ స్థాయిలో నష్టం జరిగింది, సిబ్బంది ఎవరైనా గాయపడ్డారా అన్న వివరాలు బయటికి రాలేదు. గూగుల్, యాపిల్ సహా అమెరికా టెక్ కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటామని.. వాటిలోని ఉద్యోగులు వెంటనే ఆఫీసులను వదిలి వెళ్లిపోవాలని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) హెచ్చరించిన మరునాడే ఈ దాడి జరగడం గమనార్హం. ఇంతకుముందు కూడా బహ్రెయిన్‌లోని అమెజాన్ డేటా సెంటర్‌పై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. దుబాయ్‌లోని ఫైనాన్షియల్ సెంటర్‌పై దాడుల నేపథ్యంలో.. సిటీ బ్యాంకు సహా పలు ఆర్థిక సేవల సంస్థలు తమ కార్యాలయాలు మూసివేయడం గమనార్హం. ఖతార్ తీరానికి సమీపంలోని ఒక చమురు ట్యాంకర్‌పై

➤ మిగతా 2వ పేజిలో..



## యుద్ధం ముగింపునకు సిద్ధమే

- షరతులు వర్తిస్తాయన్న ఇరాన్

టెహ్రాన్,ఏప్రిల్1 (అక్షరం న్యూస్) అమెరికా- ఇజ్రాయెల్‌తో కొనసాగుతోన్న యుద్ధాన్ని ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పేర్కొన్నారు. అయితే, తమకు కొన్ని బలమైన హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ➤ మిగతా 2వ పేజిలో..

## రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

**29మంది దుర్మరణం చెందినట్లు ధృవీకరణ**

మాస్కో,ఏప్రిల్1 (అక్షరం న్యూస్) క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్- 26 మోడల్‌కు చెందిన విమానం స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం 6 గంటలకు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది. అదే సమయంలో ఆ విమానానికి రాడర్‌తో సంబంధాలు తెగిపోయాయి. అయితే ఆ విమానం ఒక కొండను ఢీకొని కూలిపోయినట్లు

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రపంచానికి ఒరాకిల్ భారీ కుదపు

- 30వేల మంది టెక్కీల తొలగింపు
- అందులో 12వేమంది భారీతయులు

న్యూయార్క్,ఏప్రిల్1 (అక్షరం న్యూస్)అమెరికా టెక్ దిగ్గజం ఒరాకిల్ మంగళవారం ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1.62 లక్షల మంది సిబ్బందిలో 18 శాతం, అంటే దాదాపు 30,000 మందిని

➤ మిగతా 2వ పేజిలో..

## రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు

- పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ

న్యూఢిల్లీ,ఏప్రిల్1 (అక్షరం న్యూస్)) రాబోయే రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు దేశంలో ఉన్నాయని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ బుధవారంనాడు తెలిపారు. రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, రిటైల్ అవుట్‌లెట్‌లలో ఇంధనం అందుబాటులో ఉందని, ఎలాంటి ఇంధన కొరత లేదని చెప్పారు. అంతర్జాతీయ ధరల ట్రెండ్‌ను ప్రస్తావిస్తూ, రెండు నెలల క్రితం వరకూ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70 డాలర్లు ఉండగా, అది ఇప్పుడు 100 డాలర్లు దాటిందని చెప్పారు. ధరల్లో పెరుగుదల ఉన్నప్పటికీ దేశీయ వినియోగదారులకు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని తెలిపారు. 2022 ఏప్రిల్ 6 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని, 2024 మార్చిలో ధరలు రూ.2 చొప్పున తగ్గించామని, ఇప్పటికీ అదే అమల్లో ఉందని వివరించారు. అంతర్జాతీయ ధరల్లో అస్థిరత నుంచి దేశీయ వినియోగదారుల పరిరక్షణకు భారత ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ తగ్గించిందని, తద్వారా ధరల్లో ఎలాంటి పెరుగుదల లేకుండా చర్యలు తీసుకుందని చెప్పారు. దేశీయ మార్కెట్‌లో ఏటీఎఫ్, డీజిల్ లభ్యత కోసం ఎగుమతులపై సుంకం విధించినట్టు చెప్పారు. పెట్రోల్, డీజిల్ తగినంతగా అందుబాటులో

➤ మిగతా 2వ పేజిలో..



## అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్

- ఆందోళనలో ఆయకట్టు రైతాంగం
- కర్నాకటతో మాట్లాడనున్న మంత్రి ఉత్తమ్

మహబూబ్‌నగర్,ఏప్రిల్1( (అక్షరం న్యూస్) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణాధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోంది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును

➤ మిగతా 2వ పేజిలో..



## రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

**హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క**

న్యూఢిల్లీ,ఏప్రిల్1 (అక్షరం న్యూస్)గ్రామీణాభివఅద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్

➤ మిగతా 2వ పేజిలో..

## నేటి నుంచి భూభారతి అమలు

- ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,ఏప్రిల్1 (అక్షరం న్యూస్) తెలంగాణ లో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి,

➤ మిగతా 2వ పేజిలో..

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య



- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని

➤ మిగతా 2వ పేజిలో..

# యుద్ధం ముగింపునకు సిద్ధమే

➢ మొదటి పేజీ తరువాయి

ఓ ప్రకటనలో తెలిపింది. యుద్ధం ముగించాలంటే తాము విధించిన షరతులకు అంగీకరించాలని ఇరాన్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ముఖ్యంగా భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కావనే బలమైన హామీ ఇవ్వాలన్నారు. అప్పుడు ఈ యుద్ధం ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇరాన్ అధ్యక్షుడితో జరిగిన సంభాషణ తర్వాత ఆంటోనియో కోస్టా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులను తగ్గించుకోవాలని కోరారు. దౌత్య మార్గాలతో సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం గురించి ప్రస్తావించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నుంచి తనకు నేరుగా సందేశాలు అందుతున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. అయితే, ఆ దేశంతో చర్చలు జరుపుతున్నామనేది దాని ఉద్దేశం కాదన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని సందేశాలు మధ్యవర్తుల ద్వారా కూడా వచ్చాయన్నారు. యూఎస్‌తో తాము ఎలాంటి అధికారిక చర్చలు జరపడం లేదని.. ఆ దేశం చేసిన ప్రతిపాదనలపై తాము ఇంకా స్పందించలేదని వెల్లడించారు. కాల్పుల విరమణకు తాము అంగీకరించమని.. యుద్ధం ముగింపును మాత్రమే తాము కోరుకుంటున్నామని అరాగ్చీ స్పష్టం చేశారు.

# రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

➢ మొదటి పేజీ తరువాయి

తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 23 మంది సైనికులు, ఆరుగురు సిబ్బంది ఉండగా.. వారందరూ మృతిచెందారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సాంకేతిక సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనా వేసింది. విమానంపై దాడి జరిగింది అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ప్రమాదానికి గురైన ఆంటోనోవ్ ఎన్- 26 విమానాలను 1960 చివరలో ప్రవేశపెట్టారు. వీటని సైనిక అవసరాలతో పాటు సరుకు రవాణాకు ఉపయోగిస్తుంటారు. అయితే ఈ మోడల్‌కు చెందిన విమానాలు గత కొన్నేళ్లుగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇదే ఏడాది దక్షిణ సూడాన్‌లో జరిగిన ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 2022లో ఉక్రెయిన్‌లో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. 2020లో శిక్షణ విమానం కూలి 20 మంది మరణించారు.

# ప్రపంచానికి ఒరాకిల్ భారీ కుదపు

➢ మొదటి పేజీ తరువాయి

తొలగించినట్లు సమాచారం. వీరిలో ఏకంగా 12,000 మంది భారతదేశానికి చెందిన ఉద్యోగులే కావడం గమనార్హం. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటలకు వేలాది మంది ఉద్యోగులకు ఒకేసారి లేఆఫ్ మెయిల్స్ పంపించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వారి రోల్స్ అవసరం లేదని పేర్కొంటూ తొలగింపు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 31నే వారి చివరి పనిదినంగా ప్రకటించడంతో పాటు, కంపెనీ ల్యాప్‌టాప్‌లు, సిస్టమ్‌ల యాక్సెస్‌ను వెంటనే నిలిపివేయడం ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ లేఆఫ్స్ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ఒరాకిల్ ఇండియాలో సుమారు 30,000 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, వారిలో గణనీయమైన శాతం ఈ కోతలకు గురైనట్లు సమాచారం. అమెరికా, కెనడాలో తొలగించిన ఉద్యోగుల్లో కూడా పెద్ద సంఖ్యలో భారతీయులే ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేనేజీరియల్ స్థాయిలో ఉన్న ఉద్యోగులే ఎక్కువగా ఈ వేటుకు గురైనట్లు సమాచారం. ఇది ఒక్క విడత మాత్రమేనని, ఇంకా మరిన్ని లేఆఫ్స్ ఉండే అవకాశం ఉందన్న వార్తలు ఉద్యోగుల్లో ఆందోళన పెంచుతున్నాయి. ఏ సమయంలోనైనా మరో చేదు వార్త వినాల్సి వస్తుందేమోనని ఐటీ ఉద్యోగులు టెన్షన్ పడుతున్నారు. ఒరాకిల్ ప్రస్తుతం నష్టాల్లో లేదు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో కంపెనీ లాభాలు గత ఏడాదితో పోలిస్తే 95శాతం పెరిగి 6.13 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే, కంపెనీ ఇప్పుడు ఎఐ డేటా సెంటర్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టుతోంది. సుమారు 156 బిలియన్ డాలర్ల ప్రాజెక్ట్ చేపట్టగా, అందులో భాగంగా ఇప్పటికే 50 బిలియన్ డాలర్లు అప్పు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఖర్చులను తగ్గించేందుకు ఉద్యోగాల కోతలు విధిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చర్యల ద్వారా కంపెనీకి దాదాపు 10 బిలియన్ డాలర్ల వరకు నగదు ఆదా అవుతుందని అంచనా. ఇక తొలగించిన ఉద్యోగులకు కంపెనీ కొన్ని పరిహారాలు ప్రకటించింది. అదనంగా మూడు నెలల జీతం,కంపెనీలో పని చేసిన ప్రతి ఏడాదికి 15 రోజుల జీతం, మిగిలిన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం,కార్మిక చట్టాల ప్రకారం గ్రాట్యుటీ.అయితే, ఈ ప్రయోజనాలు కంపెనీ నిర్దేశించిన గడువులోపు రాజీనామా చేసిన వారికే వర్తిస్తాయని పేర్కొన్నారు.

# రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు

➢ మొదటి పేజీ తరువాయి

ఉన్నాయని, ఎవరూ అందోళన చెందవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని కోరారు. గృహావసరాలు, సీఎన్‌జీ ట్రాన్స్‌పోర్ట్‌కు 100 శాతం సరఫరాకు భరోసా ఇచ్చారు. విస్తరణ ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. మార్చిలో 3,25,000 కనెక్షన్లకు నేచురల్ గ్యాస్ సరఫరా చేశామని, 2,85,000 కొత్త కనెక్షన్లు ఇచ్చామని, 3,50,000 కొత్త వినియోగదారులు కనెక్షన్ కోసం రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. ల్జీజీకి సంబంధించి 60 శాతం దిగుమతులపై మనం ఆధారపడి ఉన్నామని చెప్పారు. అంతర్జాతీయంగా ఎల్పీజీ ధరలు 522 డాలర్ల నుంచి 780 డాలర్లకు పెరిగిందన్నారు. అయినప్పటికీ డొమెస్టిక్ వినియోగదారుల ఎల్‌పీజీ సిలెండర్ల ధరలను పెంచలేదని చెప్పారు. ధరల్లో పెరుగుదల వల్ల తలెత్తిన నష్టాన్ని తట్టుకునేందుకు ఆయిల్ మా÷-గ్గ÷టింగ్ కంపెనీలకు ప్రభుత్వం సపోర్ట్ అందిస్తోందన్నారు. 2023లో ఓఎంసీలకు రూ.22,000 కోట్లు కేటాయించగా, 2025-26లో సుమారు రూ.30,000 కోట్లకు ఆమోదం తెలిపామని చెప్పారు. ఏ ఒక్క గ్యాస్ ఏజెన్సీ నుంచి స్టాకు లేదనే సమాచారం లేదని, మంగళవారంనాడు కూడా 60 లక్షల సిలెండర్ల పంపిణీ జరిగిందని చెప్పారు.

# అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్

➢ మొదటి పేజీ తరువాయి

ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని , సంబంధిత మంత్రిని కోరారు.మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూరు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది.

# రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

➢ మొదటి పేజీ తరువాయి

ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆరు గ్యారెంటీలపై నిలదీయండి: రామ్

హైదరాబాద్,ఏప్రిల్1 కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 6 గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న నిర్లక్షవైఖరిపై నిరసన తెలుపుతూ నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ముందుగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లయినా ఇంతవరకు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో బూత్ స్థాయి కార్యకర్తలు బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి బోగస్ ఓటర్లను ఏరి వేయడంలో సహకరించాలన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు రాబోయే రోజుల్లో ఎప్పుడైనా వచ్చే అవకాశమున్నందున పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేటి నుంచి భూభారతి అమలు

➢ మొదటి పేజీ తరువాయి

రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు

# రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

➢ మొదటి పేజీ తరువాయిం

ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి గ్రామ పంచాయతీ 'గుడ్ గవర్నెన్స్' విభాగంలో జాతీయ అవార్డును దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ 'విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ' విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించింది. గ్రామ స్థాయిలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం , మహిళా సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ఈ గౌరవం దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన , మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్టమైన చర్యలకు ఈ అవార్డులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది , గ్రామస్థులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు రాష్ట్రంలోని ఇతర పంచాయతీలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచి జాతీయ స్థాయిలో తెలంగాణ కీర్తిని చాటాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

## దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తున్న కూటములు

- రెండు కూటములను సాగనంపండి
- కేరళ ప్రచారంలో రాజ్‌నాథ్ సింగ్ పిలుపు

తిరువనంతపురం,ఏప్రిల్1 కేరళంలోని కష్టజీవులు, నిజాయతీపరులైన ప్రజలను దశాబ్దాలుగా లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్, యునైటెడ్ డెమొక్రటక్ ఫ్రంట్‌లు వంచిస్తున్నాయని, రెండు కూటమిల్లో ఎవరో ఒకరిని ఎంచుకోవడం కాకుండా రెండింటినీ ఇంటికి సాగనంపాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరవూర్ నియోజకవర్గంలో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ జెండాలు, గుర్తులు వేరైనప్పటికీ వాటి ప్రవర్తన, క్యారెక్టర్ ఒకటేనని చెప్పారు. ఆలోచనా ధోరణి కూడా ఒకటేనన్నారు. సమాజాన్ని విడగొట్టడం, కేరళం ఆర్థిక వ్యవస్థను పతనం చేయడం కోసం పనిచేస్తుంటాయని విమర్శించారు. ఎల్డీఎఫ్ అంటే లూటీలు, విభజనలు, వైఫల్యం(లూట్, డివిజన్, ఫెయిల్యూర్) అని రాజ్‌నాథ్ నిర్వచించారు. యూడీఎఫ్‌ను నమ్మదగని, నిజాయతీలేని, మోసపూరితమైనది(అన్‌ట్రస్ట్‌వర్తీ, డిసానెస్టీ, ఫ్రాడ్)గా రాజ్‌నాథ్ అభివర్ణించారు. రెండిట్లోనూ 'ఎఫ్' అనేది కామన్ అనీ, 'ఫ్రంట్' అంటే కరప్షన్ అని ఘాటుగా విమర్శించారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఈ సారి కేరళం ఎన్నికల్లో ఎల్డీఎఫ్, యూడీఎఫ్‌కు గట్టి సవాల్ విసిరేందుకు ప్రచారం ముమ్మరం చేస్తోంది. సీపీఎం సారథ్యంలోని ఎల్డీఎఫ్ దశాబ్ద కాలంగా అధికారంలో ఉంది.

# అమెజాన్‌పై దాడి

➢ మొదటి పేజీ తరువాయి

ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. దీనితో నౌకలో భారీగా మంటలు చెలరేగాయి. అది ఖతార్ ఎనర్జీ సంస్థ లీజుకు తీసుకున్న ట్యాంకర్ అని, అందులోని 21 మంది సిబ్బందిని కాపాడామని ఆ దేశ రక్షణ శాఖ ప్రకటించింది. అయితే అది ఇజ్రాయెల్‌కు చెందిన 'ఆక్వా 1' చమురు నౌక అని, పక్కా సమాచారంతో దాడి చేశామని ఐఆర్‌జీసీ తెలిపింది. నిండా చమురుతో ఉన్న కువైట్ ట్యాంకర్ నౌకపై దాడి జరిగిన మరునాడే ఇది జరగడం గమనార్హం.

### కువైట్ విమానాశ్రయంలో మంటలు

ఇరాన్ డ్రోన్ దాడులతో కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇంధన ట్యాంకులకు మంటలు అంటుకున్నాయి. భారీగా పొగలు వెలువడ్డాయి. విమానాశ్రయంపై ఇలా దాడులు జరగడం వారంలో ఇది రెండోసారి. ఇక యూఏఈలోని ఫుజైరాలో క్షిపణి శకలాలు పడి ఒకరు మృతిచెందారు.

ఇజ్రాయెల్‌లోని బెన్‌గురియన్ విమానాశ్రయంలో అమెరికా ట్యాంకర్ విమానంపై దాడి చేశామని ఐఆర్‌జీసీ తెలిపింది. ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్, జేరుసలేం, సెంట్రల్ ఇజ్రాయెల్ తదితర ప్రాంతాల్లో దాడులు జరిగాయి. ఇరాన్, హెజ్బొల్లా దాడుల్లో ఇప్పటివరకు 6,286 మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ ఆరోగ్య శాఖ బుధవారం వెల్లడించింది. తాము పలు క్షిపణులను దక్షిణ ఇజ్రాయెల్ వైపు ప్రయోగించామని హౌతీలు ప్రకటించారు.

### విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్..

లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఉధృతంగా కొనసాగుతున్నాయి. లెబనాన్ దక్షిణ ప్రాంతంలో తీవ్ర విధ్వంసం జరుగుతోంది. ఇప్పటివరకు 1,318 మంది మరణించారు. ఇరాన్‌కు మద్దతుగా లెబనాన్‌లోని హెజ్బొల్లా సంస్థ ఇజ్రాయెల్‌పైకి వరుసగా రాకెట్ దాడులు చేస్తోంది. ఈ క్రమంలో హెజ్బొల్లా చీఫ్ నయీమ్ ఖసీమ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఇరాన్ నూతన సుప్రీంలీడర్ మొజ్తాబా ఖమేనీ పేరిట ప్రకటన విడుదలైంది.

ఇరాన్‌లోని టెహ్రాన్, ఇస్ఫహాన్, తబ్రిజ్, అహ్వాజ్, షిరాజ్, బందర్ అబ్బాస్, కరజ్‌నగరాలపై అమెరికా, ఇజ్రాయెల్ బాంబులు కురిపించాయి. ఇస్ఫహాన్‌లోని విమానాశ్రయం ధ్వంసమైంది.

ఇరాన్‌లో ఇప్పటివరకు 800 వైమానిక దాడులు చేశామని.. బాంబులు, డ్రోన్లు, క్షిపణులు కలిపి సుమారు 16 వేలకుపైగా పేలుళ్ల సృష్టించామని ఇజ్రాయెల్ ప్రకటించింది. సుమారు 2 వేల మంది ఇరాన్ సైనికులు తమ దాడుల్లో మృతిచెందారని తెలిపింది.

ఇరాన్‌లోని టోఫిగ్ ఫార్మా పరిశ్రమపై ఇజ్రాయెల్ దాడిచేసి ధ్వంసం చేసింది. ఆ పరిశ్రమలో నిషేధిత ఫెంటానిల్ మాదకద్రవ్యాన్ని తయారు చేస్తుండటంతో దాడి చేశామని పేర్కొంది.

### యూర్‌పకు 'హోర్ముజ్' దెబ్బ: ఐఈఏ

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధి మూసివేత ప్రభావం చాలా తీవ్రస్థాయికి చేరుతోందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఈఏ) హెచ్చరించింది. ముఖ్యంగా యూరప్ దీని ప్రభావాన్ని భారీగా ఎదుర్కోబోతోందని పేర్కొంది. ప్రస్తుతం చమురు రవాణాలో లోటు రోజుకు 1.2 కోట్ల బ్యారెళ్లకు చేరుకుందని ఐఈఏ చీఫ్ ఫతీ బిరోల్ తెలిపారు. 40 కీలక ఇంధన వ్యవస్థలు దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా విమాన ఇంధనం (జెట్ ఫ్యూయల్), డీజిల్‌కు కొరత తలెత్తుతోందని వెల్లడించారు.

### మస్క్ 'స్టార్ లింక్'నూ టార్గెట్ చేస్తాం

అక్రమంగా ఇంటర్నెట్ అందిస్తున్న ఎలాన్ మస్క్ కంపెనీ 'స్టార్ లింక్'నూ లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్‌లోకి స్మగుల్ చేసిన స్టార్ లింక్ కిట్ల సాయంతో.. అమెరికా, ఇజ్రాయెల్ ఉగ్రవాదులు కీలక సమాచారాన్ని బయటికి చేరవేస్తున్నారని మండిపడింది. అదే సమయంలో బహ్రెయిన్, కువైట్, యూఏఈలలో స్టార్ లింక్ సాయంతో ఇరాన్‌పై దాడులకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించింది. ఈ మేరకు పశ్చిమాసియా ప్రాంతంలో స్టార్‌లింక్ సేవలకు సంబంధించిన ఇన్ఫోగ్రాఫిక్‌తో ఫార్స్ న్యూస్ ఏజెన్సీ కథనం ప్రచురించింది. అత్యాధునిక సాంకేతికత సహాయంలో ఇరాన్‌లో స్టార్ లింక్ కిట్లను వినియోగిస్తున్నవారిని గుర్తించి, అరెస్టు చేశారని వెల్లడించింది.

### యుద్ధంలోకి సౌదీ, యూఏఈ!

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గే పరిస్థితి కనిపించకపోవడం, ఇరాన్ ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా దాడులు చేస్తున్న నేపథ్యంలో.. సౌదీ అరేబియా, యూఏఈ కూడా యుద్ధం రంగంలోకి దిగనున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా తమ దేశాల్లోని కీల క చమురు వ్యవస్థలపై, మౌలికసదుపాయాలపై ఇరాన్ దాడులు, హోర్ముజ్ జలసంధి మూసివేతతో ఇబ్బందుల నేపథ్యంలో ఈ ఆలోచనకు వచ్చాయి. గల్ఫ్ దేశాలు, ఇజ్రాయెల్ రక్షణ శాఖ ఉన్నతాధికారులను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ దీనిపై కథనం ప్రచురించింది. హోర్ముజ్ జలసంధి రక్షణ, ఇరాన్ పెట్టిన సముద్రపు మందుపాతర (సీమైన్స్)ను తొలగించడం కోసం సైనికపరంగా జోక్యం చేసుకోవాలని భావిస్తున్నట్టుగా యూఏఈ అధికారులు వెల్లడించారని పేర్కొంది.

# సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

● ఆర్జి3- జి.యం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా )ఎప్రిల్ 01 అక్షరం న్యూస్ :

సమిష్టి కృషితోనే ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3 ఏరియా ఓ.సి.పి-2 ఉపరితల గని నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని సాధించినందుకు గాను బుధవారం ఓ.సి.పి-2 ఉపరితల గని లో ఏర్పాటు చేసిన అభినందన సభకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం ఓ.సి.పి-2 ఉపరితల గనికి నిర్దేశించిన 30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 29.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సమిష్టి కృషితో సాధించినందుకు సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. అలాగే 29.34 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసి రికార్డు సాధించినందుకు అభినందించారు. ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని, యంత్రాలకు చిన్న, చిన్న మరమ్మతులు ఉన్న వాటిని త్వరగా పూర్తిచేసి అందుబాటులో ఉండేవిధంగా చూడాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. అనంతరం మూడు షిఫ్ట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రము, బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, ఇంచార్జ్ మేనేజర్ సంపత్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వి.సునీల్ ప్రసాద్, పిట్ సెక్రటరీలు సురేష్, మనోహర్, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్థిక సంవత్సరం పూజా కార్యక్రమాలు నిర్వహించిన జి.యం.లు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 01 అక్షరం న్యూస్ :

2026-27 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఏప్రిల్ 1 బుధవారం నాడు జి.యం. కార్యాలయంలోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, సంస్థ లాభాల బాటలో పయనించాలని, ఉద్యోగులందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్వోటుజిఎంలు బండి సత్య నారాయణ, బి.వి. సత్య నారాయణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, విభాగాధిపతులు రాజారెడ్డి, బి.టి. మురళీ కృష్ణ, ఐలయ్య, సుదర్శనం, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకమును సద్వినియోగం చేసుకోండి

● ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ
● సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 01 అక్షరం న్యూస్:

ఉపాధి హామీ పథకమును సద్వినియోగం చేసుకోవాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె. ప్రతిమ పీవీ రావు కోరారు. గ్రామ అభివృద్ధి దిశలో భాగంగా ఉపాధి హామీ పథకం పనిచేస్తుందన్నారు. ఈ మేరకు బుధవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామగిరి జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఆమె ప్రారంభించారు. గ్రామంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తోందని ఆమె తెలిపారు. గ్రామంలో రోడ్లు, కాలువల మరమ్మతులు వంటి అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, ఈ పనుల ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు, పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. అలాగే పనుల పారదర్శకతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమను ఉపాధి కూలీలు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కేక్కర్ల ఉష, ఫీల్డ్ అస్సిటెంట్ సందేవేన జ్యోతి కుమార్, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల నల్ల బ్యాడ్జిలతో బ్లాక్ డే గా నిరసన

● లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే పోరాటాలు ఉధృతం చేస్తాం:ఎ ఎన్. బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు, సిఐటియు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నాలుగు లేబర్ కోడ్ల అమలకు వ్యతిరేకంగా సిఐటియు అనుబంధ తెలంగాణ రైల్వే కాంట్రాక్ట్, క్యాజువల్ అండ్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రామగుండం రైల్వే ఆర్ఓహెచ్ వ్యాగన్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్-డే పాటించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మరియు యూనియన్ గౌరవ సలహాదారు కామ్రేడ్ ఎన్ బిక్షపతి మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఈరోజు నుంచి మొండిగా అమలు చేయడానికి పూలు ఉంటుంది. ఇస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో దశాబ్దాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్లకు మరియు పెట్టుబడిదారీ వర్గాలకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే విధంగా ఈ చట్టాలను తీసుకురావడం జరిగింది. 8 గంటల పని దినం స్థానంలో 12 గంటల వరకు చేయించుకోవచ్చని, సంక్షేమ పథకాలు వంటి పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ వంటిది చట్టాల అమలు యజమాన్యాల దయాదాక్షిణ్యాలకు వదిలేయడం జరుగుతుందని, ఇలాంటి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలు కొనసాగించాలని, లేనియెడల మరింత తీవ్రంగా పోరాటాలు చేయాల్సి వస్తుందని కేంద్రం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్, కోశాధికారి తిరుపతి, సరళ, రాధ,ఈదునూరి బాబు,అవినాష్, శ్రీకాంత్, దేవేందర్, సుక్క కుమార్, బాలాజీ, సుమన్, అమృత, పద్మ, మానేస్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను వసూలు లో రామగుండం అగ్రస్థానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్రంలోని మునిసిపల్ కార్పొరేషన్ల ఆస్తి పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ అత్యధిక శాతం వసూళ్లు సాధించి కార్పొరేషన్ కేటగిరీ లో అగ్ర స్థానంలో నిలిచింది. మార్చి 31, 2026 తో ఆర్థిక సంవత్సరం గడువు ముగిసేనాటికి 75.28 శాతం పన్నువసూళ్లు సాధించింది. ఆర్థిక సంవత్సరం 2025-26 కు సంబందించి ఆస్తి పన్ను మొత్తం డిమాండ్ రూ. 19 కోట్ల 22 లక్షల 97 వేలు కాగా రూ. 14 కోట్ల 47 లక్షల 67 వేలు వసూలయ్యాయి. దీంతో ఆర్థిక సంఘం పెర్ఫార్మెన్స్ గ్రాంట్స్ పొందడానికి కూడా రామగుండం నగర పాలక సంస్థ అర్హత సాధించింది. మెరుగైన ఆస్తి పన్ను వసూళ్లు సాధించినందుకు నగర పాలక సంస్థ వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్ లు , రెవెన్యూ విభాగం సిబ్బందిని నగర మేయర్ మహంకాళి స్వామి , కమిషనర్ జె . అరుణ శ్రీ అభినందించారు. సకాలంలో పన్నులు చెల్లించి నగరపాలకసంస్థకు సహకరించిన పన్ను చెల్లింపుదారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కాగా 2026 -27 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన ఇంటి పన్ను ఏప్రిల్ 30, 2026 లోపు చెల్లించిన వారికి ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద పన్ను మొత్తంలో 5 శాతం రాయితీ ప్రభుత్వం కల్పిస్తున్నదని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువు ముగిసే లోపు 5 శాతం రాయితీ తో ఆస్తి పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు.

## గ్రంథాలయం ఏర్పాటు కోసం.. మూతపడిన డిస్పెన్సరీ, సింగరేణి అధికారుల క్వార్టర్ల పరిశీలన



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గ్రంథాలయం ఏర్పాటు చేయడానికి అనువైన భవనం కొరకు విఠల్ నగర్ లోని సింగరేణి డిస్పెన్సరీ , పార్క్ ప్రక్కన గతంలో డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ విభాగం) నిర్వహించిన సింగరేణి క్వార్టర్ లను రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సశీధర్భంగా ప్రభుత్వం నుండి గ్రంథాలయం అభివృద్ధి కొరకు రూ 60.00 లక్షల నిధులు మంజూరయిన నేపధ్యంలో ఎం ఎల్ఎ సూచనల మేరకు అనుకూలమైన భవనం అన్వేషిస్తున్నట్లు మేయర్ తెలిపారు. విఠల్ నగర్ లో మూతపడిన సింగరేణి డిస్పెన్సరీ భవనం గ్రంథాలయం కొరకు కేటాయించాలని సింగరేణి అధికారులను కోరనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో భవనానికి మెరుగులు దిద్ది ఆధునిక డిజిటల్ లైబ్రరీ సదుపాయాన్ని పాఠకులకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన వెంట కార్పొరేటర్లు ముస్తాఫా , షేక్ బాబు మియా , నాయకులు చుక్కల శ్రీనివాస్ తో పాటు నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి. రామన్ తదితరులు ఉన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా జోగు కార్యక్రమం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖనిలో నిర్మితమైన శ్రీశ్రీశ్రీ హేమలంబ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి పావనం, జోగు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఎన్టీపీసీ కృష్ణనగర్‌లోని మంథని మునిసిపల్ మూడో వార్డు కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్ , ఎస్ఆర్ఎం కన్స్ట్రక్షన్స్ అధినేత మాచిడి మహేందర్ గౌడ్ స్వగృహంలో వారికి సంప్రదాయ పద్ధతిలో జోగు సమర్పించారు. డోలు వాయిద్యాల నడుమ భక్తులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గౌడ సంఘం పెద్దలు మెరుగు యాదగిరి గౌడ్, బాలసాని స్వామి గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, సతీష్ గౌడ్, కోడూరి రవి గౌడ్, సంతోష్ గౌడ్, పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, గున్నాల శ్రీధర్ గౌడ్, వీరన్నపేట జనార్ధన్ గౌడ్, మేడం సురేందర్, బిందె నాగభూషణం, మండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పెద్ద సంఖ్యలో గౌడ సంఘానికి చెందిన సభ్యులు, భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం మొత్తం భక్తి వాతావరణంలో ఘనంగా జరిగింది.



# నేడు రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లో 60 వార్డు సభలు






జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఏప్రిల్ 2, 2026 గురువారం ఉదయం 10 గంటలకు 60 డివిజన్లలో ఏక కాలంలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. ప్రభుత్వ పథకాలు , వార్డు సమస్యలు గుర్తించి వాటి పరిష్కారాలపై చర్చించడం లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్థానిక కార్పొరేటర్లు , ఇతర ప్రజా ప్రతినిధులు , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఈ సభలో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు , గృహ జ్యోతి , చేయూత ఫించన్లు , షాదీ ముబారక్ , కొత్త రేషన్ కార్డులు తదితర ప్రభుత్వ పథకాలపై చర్చ ఉంటుందని అన్నారు. కావున ప్రజలు, లబ్ది దారులు వార్డు సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కాగా వార్డు సభ నిర్వహణకు సంబందించి మున్సిపల్ అధికారులు , సిబ్బంది తో నగర పాలక సంస్థ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహిశీచారు. సభ సజావుగా జరగడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. విస్తృత ప్రచారం నిర్వహించి సభలో ప్రజలు. లబ్దిదారులు పాల్గొనేలా చూడాలని అన్నారు. నగర పాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు , కొత్త పథకాల గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ . పి వి రామన్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ దేవాలయ 10 వ వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించిన ప్రభుత్వ విప్





ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 01(అక్షరం న్యూస్)

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అభయాంజనేయ స్వామి పదవ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ముక్కుకోవడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు ఈ సందర్భంగాఓదెల మండలం రూపునారాయణపేట గ్రామంలో అభయాంజనేయ దేవాలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అవాహిత దేవత ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, అవాహిత దేవత ఈవణం, నిత్యపూర్ణహుతి, మంగళహారతి మంత్రపుష్ప మహోత్సవ కార్యక్రమాన్ని కుటుంబ సమేతంగా నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అదేవిధంగా ఆలయంలో కుటుంబ సమేతంగా ఈ చండీయాగం మరియు హోమం నిర్వహించారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి పావని కుమార్తె వైష్ణవి కుమారుడు గోపికృష్ణ తోపాటు మల్లికార్జున ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య రూప్ నారాయణపేట సర్పంచ్ బొంగోని రమ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచ్లుజె గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో సౌకర్యాల కల్పన మాది సహకరించాల్సిన భాద్యత మీది :ప్రజలను కోరిన మేయర్ మహంకాళి స్వామి






జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నగర పాలక సంస్థ తరపున ప్రజలకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తామని,ప్రజలు కూడా తమ వంతు భాధ్యతగా చెత్త బయట పడవేయకుండా నగరపాలక సంస్థకు సహకరించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. వార్డు బాటలో భాగంగా బుధవారం రామగుండం నగర పాలక సంస్థ మూడవ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ , వినాయక నగర్, దొడ్డి కొమురయ్య నగర్ , శ్రీ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ వడ్లూరి రవి , అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. కార్పొరేటర్ తో పాటు స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ అధికారులు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి జి సి బి , చైన్ జి సి బి , బాబ్ కాట్ యంత్రాలతో పెద్ద మురుగు నీటి కాలువలో పూడిక తొలగించారు. మేయర్ కాలువ గట్టు పై నుండి అధికారులకు ,సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తూ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. పని పూర్తయిన తరువాతనే అక్కడి నుండి వెళ్లాలని పారిశుధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నగర పాలక సంస్థ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ , ట్రాన్స్ కో తదితర ప్రభుత్వ విభాగాల అధికారులతో కలిసి వాడ వాడలా తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. తమ ఇంటి ముందు వీధి దీపాలు వెలగడం లేదని చెప్పిన వెంటనే అప్పటికప్పుడే అక్కడికక్కడే వీధి దీపాలు పెట్టించారు. సుమారు 10 వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు. తమ డివిజన్ కు మంచి నీళ్ళు రావడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయగా వెంటనే చర్య తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన పనుల్లో వేగం పెంచాలని అన్నారు. ఇండ్ల మీద వేలాడుతున్న కరెంట్ తీగలను సవరించాలని ట్రాన్స్ కో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి పనులు నిర్వహించడంలో అధికారులకు సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. స్థానికంగా ఉన్న హోటళ్ల నిర్వాహకులు కాలువల్లో చెత్త పడవేస్తున్నారని ఫిర్యాదు చేయగా తక్షణమే వారికి నోటీసులు అందజేసి జరిమానా విధించాలని ఆదేశించారు. రోడ్ల మీద , కాలువల్లో చెత్త వేసినా వాటిని ఆక్రమించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

కాగా తమ డివిజన్ లో పర్యటిస్తున్న సంధర్భంగా కాలనీ వాసులు ఆయనకు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాలు , బొకే లకు బదులుగా నోటు పుస్తకాలు , విద్యార్థులకు ఉపకరించే వస్తువులను అందజేయడంతో వారిని ఆయన అభినందించారు. స్థానిక కార్పొరేటర్ వడ్లూరి రవి , స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు , ప్రశాంత్ నగర్ పెద్ద మనుషులు , శ్రీ నగర్ కాలనీ వైభవ్ టవర్స్ తరపున వెంకట్రావ్ , కాలనీ వాసులు భూపెల్లి శ్రీనివాస్ రావు , శ్రీ నగర వెల్ఫేర్ అసిసియేషన్ తరపున ప్రభాకర్ రావు, మాజీ ఆర్ పి త్రివేణి , కె వి ఆర్ వెజిటేబుల్స్ తరపున పది లాంగ్ నోట్ పుస్తకాలు వేర్వేరుగా అందజేయగా వినాయక నగర్ కాలనీ వాసుల తరపున నరేందర్ కలర్ చాక్ పీసులు మేయర్ కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ పి వి రామన్ , డి ఇ ఇ లు అఫ్తాబ్, జగదీష్ , షాభాజ్ , ఎ ఇ లు జమీల్, మీర్, మనోజ్ , చంద్ర మౌళి , రాంజీ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు మౌనిక , కిషోర్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్ టి పి సి రామగుండం రెండవ లేబర్ గేటు వద్ద జేపీసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీల నిరసన



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి గేట్ నెంబర్ 2 దగ్గర బుధవారం ఉదయం 8 గంటల నుండి 9:30 గంటల వరకు జేఏసీ ఆధ్వర్యంలో 200 మందితో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన తెలిపారు.దీనిని ఉద్దేశించి కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఏప్రిల్ ఒకటో తారీకు నుండి కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ చట్టాలను అమలు చేయాలని జారీ చేసిన జీవోలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ అలాగే ప్రస్తుతం పొందుతున్నటువంటి ఎంతో కొంత చట్టాలను రద్దు చేస్తూ యాజమాన్యాలకు పెట్టుబడుతారు వర్గాలకు అనుకూలమైనటువంటి చట్టాలను సవరించి యావత్ భారత దేశంలో పనిచేస్తున్న సంఘటిత అసంఘటిత కార్మికుల హక్కులు కాలు రాసే విధంగా సవరించే ఈ చట్టాలను వెలికి తీసుకోవాలని లేనియెడల రాబోయే కాలంలో ఇంకా అనేక ఉద్యమాలు చేస్తూ బిజెపి గవర్నమెంట్ కు తగిన రీతిలో గుణపాఠం చెప్పక తప్పదు అని చెప్పని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు చిలుక శంకర్ సి ఐ టి యు లక్ష్మారెడ్డి ఏఐటీయూసీ నాంసాని శంకర్ టి యు సి ఐ నుండి తోకల రమేష్ టిఆర్ఎస్ నుండి ఇజ్జగిరి భూమయ్య ఐ ఎన్ టి యు సి భూమల చందర్ కె సి ఎం ఎస్ నుండి చింతల సత్యం టి ఎన్ టి యు సి నుండి ఏ శ్రీనివాస్ పి వెంకటస్వామి టీ సత్యం ఆర్ లక్ష్మయ్య పెగడపల్లి వెంకటస్వామి ఈసం పెల్లి రాజేందర్ మహేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని

## గోదావరిఖని చౌరస్తాలో జేసీసీ ఆధ్వర్యంలో నిరసన



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ ఒకటి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు బ్లాక్ డే పిలుపు మేరకు బుధవారం గోదావరిఖని గాంధీ చౌక్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించాయి. జిల్లా కార్మిక సంఘాల (జేఏసీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో పలువురు కార్మిక నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి నష్టదాయకమని, వాటిని వెంటనే రద్దు చేసి పాత లేబర్ చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు, సమ్మెలు నిర్వహించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని వారు విమర్శించారు. ఏప్రిల్ 1 నుండి ఈ కోడ్స్ అమలు చేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం కార్మిక వర్గంలో ఆందోళనకు దారితీసిందని తెలిపారు. రానున్న రోజుల్లో కార్మికుల హక్కులు దెబ్బతినే అవకాశం ఉందని, అందుకే కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడి ఈ నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకుడు భూమల్ల చందర్, ఏఐటీయూసీ నాయకుడు శనిగల చంద్రశేఖర్, సీఐటీయూ నాయకుడు వేల్పుల కుమారస్వామి, ఐఎఫ్‌టీయూ నాయకుడు ఈ. నరేష్, టీయూసీఐఈ నాయకుడు రాజేందర్ తదితరులు మాట్లాడారు.అలాగే జిల్లా కార్మిక సంఘాల నాయకులు చిలుక శంకర్, తోకల రమేష్, మేదరి సారయ్య, కరీం, ఐ. రాజేశం, నరిమెట్ల నరసయ్య, ఎం. దుర్గయ్య, కె. ఎల్లయ్య, ఎడ్ల రవికుమార్, పెరిక వెంకటస్వామి, డి. బుచ్చమ్మ, పెరిక మొండయ్య, కట్ల శివ సతీష్ కుమార్, మోహన్, ఎస్. ప్రసాద్, పోగుల శేఖర్, కిషన్, బి. లింగన్న, అజీముద్దీన్, సమీర్, పరమేష్, రాయపోచం తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పోటీలో ద్వితీయ స్థానం సాధించిన రిశ్విక్

- అభినందించి, సైకిల్ అందించిన ఇస్కాన్ ప్రతినిధులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ ఇటీవల నిర్వహించిన ప్రపంచ స్థాయి 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్'లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థి రాకం రిశ్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి ప్రశంసలందుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. గత ఫిబ్రవరి 3న ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్' పోటీలో జిల్లా వ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా.. ఈ పరీక్షలో 95 శాతం కంటే అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జూమ్ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించి జిల్లా స్థాయి ప్రతిభావంతులను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని తిలక్ నగర్‌కు చెందిన రాకం కిరణ్–శ్వేత దంపతుల కుమారుడు, కృష్ణవేణి స్కూల్స్‌లో 8వ తరగతి చదువుతున్న రాకం రిశ్విక్ జిల్లా స్థాయి సెకండ్ టాపర్‌గా నిలిచి తన ప్రతిభను చాటాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఇస్కాన్ సంస్థ ప్రతినిధి ప్రేమ్ రాజ్ చైతన్య, రిశ్విక్‌కు బహుమతిగా సైకిల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. భగవద్గీత, భారతీయ సంస్కృతి గొప్ప తనాన్ని భావి తరాలకు తెలిపేందుకు తాము నిర్వహిస్తున్న ఈ పోటీలో రిశ్విక్ అసమాన ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పోటీలో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గోదావరిఖనికి మంచి పేరు తీసుకొచ్చిన రిశ్విక్‌ను అభినందించారు. విద్యార్థి విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. రిశ్విక్ సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇంకా ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మంజులా శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, క్యాంపస్ ప్రిన్సిపాల్, రిష్విక్ నాన్న కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో జరిగే గ్రామసభలపై సమీక్ష సమావేశం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 01 అక్షరం న్యూస్:

రామగిరి మండల ప్రజాప్రజత్ కార్యాలయంలో బుధవారం మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్, ఎంపీడీవో బద్రి శైలజ రాని ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించబడే 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' లో భాగంగా గ్రామ పంచాయతీలలో జరగబోయే గ్రామ సభలు, వాటి ప్రాముఖ్యత మరియు సెన్సస్ సర్వే అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి గ్రామసభల నిర్వహణ మరియు సర్వేలో పాటించవలసిన జాగ్రత్తలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి సుమన్, ఎంపీ ఓ ఉమేష్, ఎంఈఓ కొమురయ్య , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యను పరిష్కరించాలని రైల్వే ఏ డి ఈ ఎన్ కి వినతి పత్రం



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 01(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని హరిపురం గ్రామ శివారులో రైల్వే అండర్ బ్రిడ్జి ఎల్సీ నెంబర్ 33 ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ హరిపురం గ్రామ సర్పంచ్ గారవేణి విజయ నాగరాజు యాదవ్ రైల్వే అధికారికి వినతి పత్రం ఇచ్చారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ హరిపురం గ్రామంలో గల సౌత్ సెంట్రల్ రైల్వే విభాగం పరిధిలో ఉన్న రైల్వే క్రాసింగ్ ఎల్ సి 33 ఈవద్ద నిర్మాణంలో ఉన్న అండర్ బ్రిడ్జి పనులు పూర్తికాక ప్రజలు రైతులు ఇబ్బంది పడుతున్నారని ఈ అండర్ బ్రిడ్జి నిర్మాణం 2020 సంవత్సరం నుండి కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి సాధించలేకపోయిందని అదేవిధంగా రైతులకు ప్రయాణికులకు ఉపయోగంలోకి రాలేదు అని. ఈ ప్రాంతం లో వర్షాకాలం తుమ్మకుంట రాళ్లకుంట సూరంకుంట అనే మూడు చెరువులు ఉండడంతో అక్కడ నీరు అధికంగా నిల్వ . కావడంతో పూర్తిగా నిండి భారీ వర్షాలకు అనేకమైనటువంటి నీరు వచ్చే క్రమంలో ఈ బ్రిడ్జి నిర్మాణం సరిగా చేయకపోవడంతో వాటర్ అంతా ఒకేసారి రైల్వే బ్రిడ్జికి పైకి వెళ్లి అదే విధంగా గ్రామంలోకి వచ్చి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అదేవిధంగా వర్షాకాలం సీజన్లో ప్రయాణానికి అనుకూలంగా లేక ప్రజలు రైతులు వాహనదారులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని ఇదే దారి వెంట ఓదెలకు గానీ రైతు పొలాలలో గాని అదేవిధంగా కొలనూరులో సమ్మక్క సారక్క గద్దెల కాడికి వెళ్లడానికి అదేవిధంగా వరి ధాన్యం చేరవేయడానికి కూడా అనేక ఇబ్బందులు కలుగుతుందని వెంటనే దీనిపై చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరడం జరిగిందని అన్నారు దీనికి స్పందిస్తూ తప్పకుండా దానిపై చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి మహేందర్ వార్డు సభ్యులు బేరం రాజయ్య టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు రాకేష్ తుమ్మల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## రామభద్ర ఆటో యూనియన్ అధ్యక్షుల నూతన నియామకం



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 01(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో శ్రీ రామభద్ర ఆటో యూనియన్ సభ్యుల సమావేశం బుధవారం నిర్వహించుకొని పలు సమస్యలపై చర్చించి నూతన అధ్యక్షుని ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా మర్రి తిరుపతి ఉపాధ్యక్షుడిగా సకినాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పి చక్రపాణి ప్రచార కార్యదర్శి పి శంకర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అదేవిధంగా యూనియన్ అభివృద్ధికి తమ వంతు తప్పకుండా కృషి చేస్తానని ఆటో యూనియన్ సమస్యలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ) ఏప్రిల్ 01: ప్రభుత్వం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి స్రవంతి అన్నారు. ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని ఆశ్వరావుపల్లిలో బుధవారం దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారి కోసం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడంతో పాటు మేజర్ ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి, మెరుగైన చికిత్స కోసం పైస్థాయి ఆస్పత్రులకు సిఫారసు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చైతన్య , పంచాయతీ కార్యదర్శి ఎన్.శ్రీలత, స్పెషల్ డాక్టర్ దివ్య, సిహెచ్ ఓ ధరావత్ ర రామ్ కిషన్,సూపర్వైజర్ సృజనరంజని, ఏఎన్ఎం యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మానేరు పై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్





ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 01(అక్షరం న్యూస్ )

రూప్ నారాయణపేట మరియు విలాసాగర్ మధ్యల మానేరు నదిపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను బుధవారం పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా హైలెట్ బ్రిడ్జి నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ఈ వేసవి సీజన్లోనే బ్రిడ్జి పిల్లర్లు పూర్తిచేసే విధంగా పనిచేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా విప్ ఎమ్మెల్యే విజయరమణారావుమాట్లాడుతూ దాదాపు 80 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని నిబంధనల ప్రకారం నాణ్యతతో పనులను చేపట్టాలని పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు అదేవిధంగా పోత్కాపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు 27 కోట్లతో నూతన డబల్ రోడ్డు పనులను పరిశీలించారురోడ్డు నిర్మాణం చేసే విషయంలో ఎలాంటి ప్రలోభవలకు గురికాకుండా తప్పకుండా నాణ్యతగా నిర్మాణం చేపట్టాలని ప్రజల ప్రయాణ సౌకర్యం కోసం అనేక నిధులతో ఓదెల మండలాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని ప్రతి పనిలో నాణ్యతగా నిర్మాణం చేసి ప్రజలకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో పోత్కపల్లి సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు. రెడ్డి రజనీకాంత్ గౌడ్ ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు



## కాకా వెంకటస్వామి సహా అనేకమంది నాయకులు తెలంగాణ కోసం చేసిన త్యాగాలు మరువలేనివి పార్లమెంటులో ఎంపీ




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 01(అక్షరం న్యూస్)

కాకా వెంకటస్వామి తో సహా అనేకమంది నాయకులు తెలంగాణ కోసం అనేక త్యాగాలు చేశారనిపార్లమెంట్‌లో మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తెలంగాణ హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల అంశాలపై విస్తృతంగా ప్రస్తావించారు. 1969 తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేస్తూ, అప్పటి పోరాట స్ఫూర్తి ఇప్పటికీ అవసరమేనని అన్నారు. ఆ సమయంలో కాకా వెంకట స్వామి సహా అనేక మంది నాయకులు తెలంగాణ కోసం చేసిన త్యాగాలను స్మరించారు."నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందనే కారణంతోనే ఉద్యమం జరిగింది. కానీ ఈ రోజు వరకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదు" అని ఆయన పేర్కొన్నారు.నీటి అంశంలో ముఖ్యంగా కృష్ణా నది మరియు గోదావరి నది నీటి నిర్వహణపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత బంకచర్ల ప్రాజెక్టు అమల్లోకి వస్తే, తెలంగాణకు హక్కుగా రావాల్సిన సుమారు 200 టీఎంసీల నీరు మళ్లించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీని ప్రభావంతో ఉత్తర తెలంగాణ, ముఖ్యంగా పెద్దపల్లి ప్రాంతం ఎండబారే పరిస్థితి తలెత్తుతుందని రికార్డులో ఉంచాలని కోరారు.కేంద్ర నిధుల కేటాయింపులో అసమానత ఉందని విమర్శిస్తూ, తెలంగాణను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రైల్వే ప్రాజెక్టుల కేటాయింపులో కూడా నిధుల పంపిణీ సమానంగా జరగడం లేదని పేర్కొన్నారు.విమానాశ్రయాల విషయంలో కూడా తీవ్ర అసమానత ఉందని ఆయన ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉండగా, తెలంగాణలో మాత్రం పరిమిత సదుపాయాలే ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పెద్దపల్లి ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు డిమాండ్ చేసినప్పటికీ పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాల్లో వెనుకజల సమస్యలు తీవ్రమవుతున్నాయని, దాదాపు రెండు లక్షల మంది ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పరిశ్రమల విషయంలో పరిశ్రమల మార్గం, అర్ధవాహక తయారీ కేంద్రం వంటి ప్రాజెక్టులు తెలంగాణకు రావాల్సి ఉండగా ఇతర ప్రాంతాలకు మళ్లుతున్నాయని అన్నారు. రైతులు, ప్రజలు నష్టపోతున్నారని పేర్కొన్నారు."తెలంగాణ హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి" అని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పార్లమెంట్‌లో స్పష్టం చేశారు.

## మహావీర్ జయంతి సందర్బంగా 31 వ తేదీన మాంసం విక్రాయించరాదు

- మాంసము విక్రయించినచో చట్ట పరంగా చర్యలు
- చొప్పదండి మున్సిపల్ కమీషనర్



చొప్పదండి/ కరీంనగర్, మార్చి 30 (అక్షరం న్యూస్ )

మార్చి 30 వ తేదీ మంగళవారం రోజున మహావీర్ జయంతిని పురస్కరించుకుని చొప్పదండి పట్టణంలో ఎలాంటి కోళ్ల, మేక, గేదె మాంసమును విక్రాయించరాదని, ఒకవేళ మాంసము విక్రయించినట్టు అయితే నోటీసులు అందచేసి చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీ కమీషనర్ తెలిపారు.

## 89 వేల మెగావాట్ల స్థాపిత సామర్థ్యం దాటిన ఎన్టీపీసీ లిమిటెడ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: దేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎన్టిపిసి లిమిటెడ్ స్థాపిత సామర్థ్యం 89 వేల మెగావాట్లను దాటింది. గుజరాత్ రాష్ట్రంలోని ఖవడా సౌర విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వాణిజ్య విద్యుత్ సరఫరా ప్రారంభం కావడంతో సంస్థ మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 89,057 మెగావాట్లకు చేరుకున్నట్లు సంస్థ తెలిపింది. ప్రస్తుతం ఎన్టీపీసీ సమూహం యొక్క వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 87,977 మెగావాట్లుగా ఉంది.ఎన్టీపీసీకి అనుబంధ సంస్థ అయిన ఎన్టిపిసి రినోవబల్ ఎనర్జీ కార్పొరేషన్ గుజరాత్ రాష్ట్రంలోని ఖవడా ప్రాంతంలో నిర్మిస్తున్న సౌర విద్యుత్ ప్రాజెక్టుల నుంచి 168.02 మెగావాట్ల విద్యుత్ సరఫరాను వాణిజ్యంగా ప్రారంభించింది.ఇందులో భాగంగా 1,255 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఖవడా--ఒకటి సౌర ఫోటోవోల్టాయిక్ విద్యుత్ ప్రాజెక్ట్‌లోని 78.02 మెగావాట్ల యూనిట్ నుంచి 2026 మార్చి 31 నుంచి వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైనట్లు సంస్థ నియంత్రణ సంస్థలకు సమర్పించిన నివేదికలో పేర్కొంది.దేశంలో పునరుత్పాదక శక్తి ఉత్పత్తిని పెంచేందుకు ఎన్టీపీసీ వివిధ సౌర విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతోంది. ఖవడా సౌర ప్రాజెక్ట్ కూడా ఈ దిశలో కీలక ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు.

## కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి



జనగామ జిల్లా,/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్,)ఏప్రిల్ 01: కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నాలు గు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో సిఐటియు నాయకులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంకన్న, రమేష్, మల్లేష్, అంజనేయులు, ఉప్పలయ్య, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ లను శాలువాతో సత్కారించిన- సి ఐ వినయ్ కుమార్






మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 1(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డా. శబరిష్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో 100% హెల్మెట్లు ధరించే విధంగా, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీటీవీ కెమెరాలు మరియు గాంజారహిత గ్రామాలుగా రూపుదిద్దుకొనేందుకు చేపట్టిన కార్యక్రమంలో మొదటి విడతగ, గంగారం మండలంలోని మడగూడ మరియు బావురుగొండ గ్రామాలలో వాహనదారులు 100% హెల్మెట్లు ధరించే విధంగా, సీసీ కెమెరాలు ఏర్పాటు మరియు గాంజారహిత గ్రామంగా ఏర్పాటు చేస్తూ గ్రామపంచాయతీ తీర్మానం చేసి, దానిని ఆచరించి, విజయవంతంగా పూర్తి చేసినందుకు గూడూరు సిఐ వినయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈరోజు ఇరువురు సర్పంచులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ ఇరువురు సర్పంచులు చేసిన కృషి అభినందనీయమైనదని దేశాభివృద్ధికి గ్రామాలే పట్టు కొమ్మలని, గ్రామ ప్రజల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు, హెల్మెట్లు ధరించడం మరియు యువత పెడదారి పట్టకుండా ఉండేందుకు గాంజారహితంగా చేయడానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నానికి ప్రజల నుండి లభిస్తున్న మద్దతు అభినందనీయమైనది అన్నారు. ఇదే ఒరవడిని మిగతా అన్ని గ్రామాల సర్పంచులు వారి వారి గ్రామాలలో అమలయ్యేలా మరియు ప్రజలందరూ ఆచరించేలా చేసి మా యొక్క ప్రయత్నాన్ని విజయవంతం చేసి మన జిల్లా ఎస్పీ గారు, ఒక గొప్ప సంకల్పంతో మీ క్షేమమే ధ్యేయంగా చేస్తున్న ఈ ప్రయత్నానికి గూడూరు, కొత్తగూడ మరియు గంగారం మండలాల ప్రజలు సహకరించవలసిందిగా కోరనైనది. ఈ యొక్క కార్యక్రమంలో గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి, కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ మరియు గంగారం ఎస్సై రవికుమార్ గార్లు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి అంగడి ఆదాయం రూ.50.51 లక్షలు



-రూ.2.42 లక్షలు తగ్గిన అంగడి ఆదాయం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 01: రఘునాథపల్లి అంగడి నిర్వహణ కోసం 2026-27 సంవత్సరానికి గాను గ్రామ పం చాయతీ కమ్యూనిటీ హాల్లో బుధవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటలో నల్గొండ జిల్లా నార్కట్పల్లికి చెందిన తెల్బూరి నర్సింహ్మా రూ.50.51 లక్షలతో అంగడిని దక్కించుకున్నాడు. 2025-26 సంవత్సరానికి గాను రూ.52.93 లక్షలు రాగా, గత సంవత్సరం కంటే అంగడి ఆదాయం ఈ సారి రూ.2.42 లక్షలు తగ్గింది. తెలంగాణలోనే పేరుగాంచిన గొర్రెలు, మేకలు విక్రయించే అంగడిని మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహిస్తారు. బహిరంగ వేలం పాటలో 36 మంది పాల్గొనగా, రెండవ స్థానంలో నర్సంపేటకు చెందిన అపరాదపు రవిందర్ రూ.50.50 లక్షల వరకు పాట పాడగా, తెల్బూరి నర్సింహ్మా రూ.50.51 లక్షలకు పాట పాడి అంగడిని దక్కించుకున్నారు. అంగడి నిర్వహణకు 1 ఏప్రిల్ 2026 నుండి 31 మార్చి 2027 వరకు కాల పరిమితి ఉంటుంది. వేలం పాట కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం ఉమారాణి, ఉప సర్పంచ్ ద్యావర యాకయ్య, పరిచాయతీ కార్యదర్శి బాలకిషన్ గౌడ్, కారోబార్ హజ్మత్, కర్రె రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించలేకపోయినా ఎన్టిపిసి రామగుండం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్ట్ తోపాటు తెలంగాణ ప్రాజెక్టు 2025-26 ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది.2025 26 ఆర్థిక సంవత్సరంలో రామగుండం ఎన్టిపిసి 16255 మిలియన్ యూనిట్ల లక్ష్యానికి గాను 13757 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి 60% పి ఎల్ ఎఫ్ తో సాధించింది. 71 శాతం పిఎల్ఎఫ్ తో సాధించాల్సి ఉండగా 11% తగ్గింది. తెలంగాణ థర్మల్ స్టేషన్లోని 800 మెగా వాట్ల రెండు యూనిట్ల నుండి 10786 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి సరికి 64% పి ఎల్ ఎఫ్ జరిగినట్లు అధికార వర్గాలు వివరించాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల పలు జల విద్యుత్ కేంద్రాల్లో అధికంగా విద్యుత్ ఉత్పత్తి జరగడం వల్ల వర్షాలు కురిసిన రోజుల్లో థర్మల్ విద్యుత్ డిమాండ్ తగ్గడంతో ఎన్టిపిసి రామగుండంలో గణనీయంగా తగ్గించి ఉత్పత్తి జరిపారు, మిగతా మాసాల్లో విద్యుత్ ఉత్పత్తికి అత్యధికంగా డిమాండ్ పెరిగిపోవడం వల్ల ఎన్టిపిసి ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించింది ఎన్టిపిసిలో పూర్తిస్థాయి ఉత్పత్తిరామగుండం ఎన్టిపిసి ప్రాజెక్టులో నిన్న మొన్నటి వరకు షట్ డౌన్ లో ఉన్న అన్ని యూనిట్లను లైట్ అప్ చేశారు బుధవారం రోజున వివిధ యూనిట్ల నుండి 3806 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నట్లు అధికార వర్గాలు వివరించాయి, 200 మెగావాట్లకి చెందిన మూడు యూనిట్లు,500 మెగావాట్ల చెందిన నాలుగు యూనిట్ల తో పాటు తెలంగాణ ప్రాజెక్ట్800 మెగావాట్ల రెండు యూనిట్ల నుండి 3806 మెగా వాట్ల విద్యుత్పత్తి జరిగింది.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితుడైనా డా. పగడాల కాళీ ప్రసాద్



హన్మకొండ జిల్లా(క్రైమ్ ) /పరకాల నియోజకవర్గం /అక్షరం న్యూస్ :భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తనను నియమించినందుకు లిడాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచంద్రరావు ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి ధన్యవాదములు తెలియజేసాడు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ కాళీ ప్రసాద్ రావు నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, రాబోయే ఎన్నికల్లో పరకాల గడ్డపై కాషాయ జెండా ఎగరవేసి పార్టీని విజయపథంలో నడిపించాలని పిలుపునిచ్చాడు. కాళీ ప్రసాద్ రావు కు పార్టీ మద్దతు మరియు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్, గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్, సంగెం మండల అధ్యక్షులు దామెరప్పుల చంద్రమౌళి మరియు నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ వసూళ్లలో 8,8శాతం వృద్ధి

### మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు

హైదరాబాద్,ఏప్రిల్1: దేశంలో జిఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈస్థాయిలో పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.83 లక్షలుగా నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 5.8 శాతం వృద్ధితో రూ.1.46 లక్షల కోట్ల మేర జీఎస్టీ ఆదాయం సమకూరగా.. దిగుమతుల రూపంలో 17.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం నికరంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి 8.3 శాతం వృద్ధితో జీఎస్టీ వసూళ్లు రూ.22.27 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది.

## ఇరాన్‌పై 800 సార్లు యుద్ధ విమానాల దాడి

16వేలకు పైగా బాంబులు వేసిన ఫైటర్లు

వెల్లడించిన ఇజ్రాయిల్ మిలిటరీ శాఖ

న్యూఢిల్లీ,ఏప్రిల్1 దాదాపు నెల రోజులకు పైగా ఇరాన్, దాని మిత్ర దేశాలపై అమెరికా సహకారంతో ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ దాడులకు సంబంధించిన వివరాలను తాజాగా ఐడీఎఫ్ పంచుకుంది. యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 800 సార్లు తమ యుద్ధ విమానాలు ఇరాన్ పైకి దూసుకెళ్లాయని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ ఫైటర్‌జెట్లు 16వేలకు పైగా బాంబులను జారవిడిచినట్లు తెలిపింది. ఇరాన్ ప్రముఖ నాయకులు, మిలిటరీ కమాండర్లు, హెడ్‌క్వార్టర్లు, అణు స్థావరాలు, ఆయుధ తయారీ కేంద్రాలు, బాలిస్టిక్ క్షిపణి లాంచర్లు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ధ్వంసం చేశాం.

## కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూములు ఇచ్చిన రైతులకు రుణపడి ఉంటాం :పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గౌ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో టెక్స్టైల్ పార్కు పనులు వేగవంతం అయ్యాయి.
- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి టెక్స్టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.
- రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో ఇండ్ల ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ జిల్లా(క్రైమ్ ) /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ : గీసుగోండ మండలం కొనయమాకుల క్రాస్ రోడ్ వద్ద గల పి ఎస్ ఆర్ గార్డెన్ యందు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో భూములు కోల్పోయిన సంగెం, గీసుగోండ మండలాల పరిధిలోని రైతులకు రాజీవ్ కాలనీలో నిర్మిస్తున్న ఇండ్లకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూముల కోల్పోయిన భూ నిర్వాసితులకు రుణపడి ఉంటాము అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో మాట్లాడి టెక్స్టైల్ పార్క్ పనులను వేగవంతం చేశారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో టెక్స్టైల్ పార్క్ పనులు ప్రారంభించిన అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేయలేదు అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు.186 మంది లబ్ధిదారులకు మొదటగా 50 గజాల స్థలాలు కేటాయించినప్పటికీ, ఆ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయడం కష్టమని గుర్తించి, మంత్రి శ్రీధర్ బాబు గారు ప్లాట్ అలాట్మెంట్ జరిగిన రోజునే లబ్ధిదారుల సమక్షంలో ఈ విషయాన్ని గౌ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి 50 గజాల స్థలాన్ని 75 గజాలకు పెంచుతూ మంజూరు చేసామన్నాడు. ఇదే నిజమైన ఇందిరమ్మ రాజ్యమని అన్నాడు.రాజీవ్ గాంధీ టౌన్ షిప్ అభివృద్ధి పనులకు ఇప్పటికే 80 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నామని, ఇందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి, సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణం, 11 కె.వి 3 ఫేజ్ 5 వైర్ ఎల్టీ లైన్స్, కొత్త ఎం ఎస్ ఎం ఈ క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నాడు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి పర్యటన అనంతరం భూ నిర్వాసితులకు గృహ నిర్మాణం కోసం 863 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసామన్నాడు. భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో భాగంగా లేఔట్ చేసిన వారికి డ్రా సిస్టం ద్వారా ప్లాట్లు కేటాయించామని అన్నారు.ప్రాంత అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కూడా సహకారం అందిస్తున్నారు అని అన్నాడు.అలాగే అక్రమ లేఅవుట్లు, కబ్జాలపై కఠిన చర్యలు తీసుకుంటాం అని,చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై ఉక్కు పాదం మోపుతాం అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్.

వరంగల్ జిల్లా/ వరంగల్ టౌన్/ ఏప్రిల్ 1/ అక్షరం న్యూస్ -:

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 34 వ డివిజన్లో శివనగర్ కు చెందిన విద్య మారి ప్రశాంత్ నాయి బ్రాహ్మణ అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగినది. వారి కుటుంబానికి శివనగర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్ ఆధ్వర్యంలో వారింటికి వెళ్లి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ పరామర్శించారు. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని ఇస్తూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని, వారికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లో అధికారులు, నాయకులతో చర్చించి మంజూరు చేయిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆ కుటుంబం కు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



## కోమట్లగూడెంలో మిన్నంటిన 'శరణుఘోష'



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 1(అక్షరం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అయ్యప్ప స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు జరిగాయి. అనంతరం భక్తుల కోసం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. మణికంఠుని నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగిపోయాయి. అయ్యప్ప స్వామికి నీరాజనాలు అర్పిస్తూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు చేసిన శరణుఘోషతో కోమట్లగూడెం పులకించిపోయింది.ఏటా నిర్వహించే ఈ వేడుకలు ఈసారి మరింత వైభవంగా జరగడం పట్ల స్థానిక భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భక్తి భావం వెల్లివిరిసిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అయ్యప్ప స్వాములు మరియు భక్తజనం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ముదిరాజ్ సమన్వయ కమిటీ సన్నాక సమావేశం



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 01(అక్షరం న్యూస్)

హైదరాబాదులో ముదిరాజ్ ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో బుధవారం చైర్మన్ శ్రీ బోరా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అధ్యక్షతన ముదిరాజ్ సమన్వయ కమిటీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు నిర్మాణంలో కొన్ని ముఖ్యమైన తీర్మానాలను ప్రవేశపెట్టారు ముదిరాజులందరూ ఒకే తాటి పైకి తీసుకురావాలని సమన్వయ కమిటీ పనిచేయబోతుందని తీర్మానించడం జరిగినది. ఈ సమావేశం క్రింది తీర్మానాలు చేయడం జరిగింది. ప్రధాన డిమాండ్.--బీసీ -డి నుండి బీసీ ,ఏ లోకి తీసుకురావడానికి సవాళ్లపై చర్చించడం జరిగినది.-- కోకాపేట ముదిరాజ్ ఆత్మగౌరవ భవనాన్ని త్వరలో ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ట్రస్టు నిర్మాణం చేయాలని తీర్మానం చేయడం జరిగింది.-- తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ముదిరాజ్ ముఖ్య సంఘ నాయకులు మేధావులు రిటైర్డ్ ఉద్యోగస్తులు మరియు రాజకీయ నాయకుల కమిటీ నిర్మాణాలను చేయాలని తీర్మానించడం జరిగింది.-- ముదిరాజు సామాజిక ఆర్థిక రాజకీయ అణిచివేసే కుట్రలు జరుగుతున్నాయని ఇకపై కుట్రల ను ఉపేక్షించేది లేదని చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రకటించారు. -- ఇకముందు గ్రామస్థాయి నుంచి ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించేందుకు ముందుంటామని ఆయన వివరించారు.ఈ సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, అందే బాబయ్య ముదిరాజ్, ఉప్పరి నారాయణ ముదిరాజ్, మొరే రోహిత్ ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, డాక్టర్ రెడ్డబోయిన వినోద్ ముదిరాజ్, భీమా లక్మణ్ ముదిరాజ్, రావుల రాజశేఖర్ ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్, ఇట్లు మోహన్ రాజు ముదిరాజు, పి వెంకటేష్ ముదిరాజ్, పుట్టి రాజు ముదిరాజ్, మాల కనకయ్య ముదిరాజ్, నిజ్జని రమేష్ ముదిరాజ్, సుభాషిని ముదిరాజ్, దీపిక ముదిరాజ్, నూతి చలపతి ముదిరాజ్, చింతల్ శ్రీలత ముదిరాజ్, పిట్టల నగేష్ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజు తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థిక స్వావలంబనకే ప్రభుత్వ ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఏప్రిల్ 1 /అక్షరం న్యూస్-

ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి మండలంలోని పెర్కపల్లి గ్రామ రైతు వేదికలో ఎం.ఎస్.ఎం.ఈ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు అలీప్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 'రాంప్' ప్రాజెక్టు ద్వారా స్వయం సహాయక సంఘాలు మరియు స్టార్టప్‌లను చిన్న తరహా పరిశ్రమలుగా మార్చి అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద 1,500 మహిళా సంఘాలు, 500 అంకుర సంస్థల అభ్యున్నతి కోసం పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మరియు నైపుణ్యాభివృద్ధిపై 15 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.?మహిళల సంక్షేమం కోసం అమలవుతున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రుణాల సదుపాయం కల్పిస్తున్నామని కలెక్టర్ గుర్తుచేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా విద్యార్థుల దుస్తుల తయారీ అవకాశాన్ని మహిళా సంఘాలే సద్వినియోగం చేసుకున్నారని ఆయన అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి ఉపాధి అవకాశాలను మహిళలు వినియోగించుకొని, ఆర్థికంగా ఎదిగి కుటుంబ పోషణకు తోడ్పడుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అలీప్ సంస్థ ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్‌జీఓల స్వేచ్ఛకు భంగం కలిగించొద్దంటూ పార్లమెంట్ వద్ద నిరసనలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.

న్యూ ఢిల్లీ/ ఏప్రిల్ 1 / అక్షరం న్యూస్ -:

విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్ ఆర్ సి ఏ )లో ప్రతిపాదిత మార్పులు ఎన్‌జీఓల కార్యకలాపాలకు ఆటంకం కలిగించకుండా ఉండాలని కోరుతూ.. కాంగ్రెస్, విపక్ష పార్టీల ఎంపీలతో కలిసి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం పార్లమెంట్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. 2024--25, 2026 సవరణ బిల్లుల్లోని కఠిన నిబంధనలు ఎన్‌జీఓల పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ నినాదాలతో హోరెత్తించారు. పారదర్శకతతో పాటు స్వచ్ఛంద సంస్థల కార్యాచరణ స్వేచ్ఛను కాపాడే విధంగా చట్టంలో సవరణలు చేయాలని కోరారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం తీరు మారాలని, సంస్థల స్వేచ్ఛను హరించేలా ఉండకూడదని డిమాండ్ చేశారు.




# మహిళల ఆర్థిక స్వావలంబనకే ప్రభుత్వ ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



?మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఏప్రిల్ 1 /అక్షరం న్యూస్-

ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి మండలంలోని పెర్కపల్లి గ్రామ రైతు వేదికలో ఎం.ఎస్.ఎం.ఈ (మీవీజు), గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు అలీప్ (ఊూజూూా) సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 'రాంప్' (=ూవీూ) ప్రాజెక్టు ద్వారా స్వయం సహాయక సంఘాలు మరియు స్టార్టప్‌లను చిన్న తరహా పరిశ్రమలుగా మార్చి అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద 1,500 మహిళా సంఘాలు, 500 అంకుర సంస్థల అభ్యున్నతి కోసం పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మరియు నైపుణ్యాభివృద్ధిపై 15 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.

?మహిళల సంక్షేమం కోసం అమలవుతున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రుణాల సదుపాయం కల్పిస్తున్నామని కలెక్టర్ గుర్తుచేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా విద్యార్థుల దుస్తుల తయారీ అవకాశాన్ని మహిళా సంఘాలే సద్వినియోగం చేసుకున్నారని ఆయన అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి ఉపాధి అవకాశాలను మహిళలు వినియోగించుకొని, ఆర్థికంగా ఎదిగి కుటుంబ పోషణకు తోడ్పడుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అలీప్ సంస్థ ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై సర్కార్ ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఏప్రిల్ 1 /అక్షరం న్యూస్-

ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి మరియు మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ఆయన బెల్లంపల్లి మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలను, విద్యా సంస్థలను ఆకస్మికంగా సందర్శించి అభివృద్ధి పనులను సమీక్షించారు. ముందుగా బెల్లంపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (ఖ+దీఎ) సందర్శించిన కలెక్టర్, తరగతి గదులు, మరుగుదొడ్లు మరియు పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను స్వయంగా ప్రశ్నల ద్వారా పరీక్షించిన ఆయన, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

?అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, రికార్డులను మరియు హాజరు పట్టికను తనిఖీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించి, సమయపాలన పాటించని 11 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ధ్రువపత్రాల కోసం వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల నిల్వలు, వార్డుల నిర్వహణను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

?పర్యటన ముగింపులో బట్వాన్‌పల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 15 రోజుల పాటు నిర్వహించే ఈ వైద్య శిబిరాలను పకడ్బందీగా చేపట్టాలని, ప్రజలకు ఉచితంగా మందులు అందిస్తూ అవసరమైన పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో "ఇందిరమ్మ"వెలుగులు





కరీంనగర్, చిగురుమామిడి ఏప్రిల్ 01 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం చిగురుమామిడి మండలం గునుకులపల్లి గ్రామంలో బరిగెల మమత-రాజు దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు.ఎలాంటి అవినీతికి తావులేకుండా, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో కాలయాపన చేసి పేదలను వంచించిందని, కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని పేర్కొన్నారు.మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు వేగంగా నిర్మించుకుని గృహప్రవేశాలు చేయాలని ఆయన కోరారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితోనే నేడు వేలాది కుటుంబాలు గూడు పొందుతున్నాయి అని అన్నారు.?మండలంలో 341, గుణుకుల పల్లె (పైలట్) 36 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినాయని, ఇప్పటివరకు 80 శాతం ఇండ్ల నిర్మాణం పూర్తయిందని వారు అన్నారు.తమ ఇన్నేళ్ల నిరీక్షణను ఫలించేలా చేసి, సొంతింటి కలను నెరవేర్చినందుకు లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను తిరుపతి రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజ్ కుమార్, ఇందుర్తి సర్పంచ్ చింతపుల నరేందర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోడిగ పరుశరాములు, ఎండి కుతుబుద్దిన్,హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి లు అరుణ్, సుమంత్,ఉపసర్పంచ్ గునుకుల లత - అశోక్ రెడ్డి, డీసీసి జిల్లా సభ్యుడు చిట్టుమల్ల రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పూదరి వేణు గౌడ్, చిట్యాల బాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కూన బాలయ్య, కాంగ్రెస్ నాయకులు, కూనచ్చుల మహేందర్ ముదిరాజ్ , వెన్నం రాజిరెడ్డి,వార్డు సభ్యులు బరిగేల మోహన్,కూన రాజయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండుతున్న పట్టించుకోని మంత్రి



- కాగితాలకే పరిమితం అవుతున్న కోట్లాది రూపాయలు
- విద్యుత్ కోతలు,సాగునీరు అందక నష్టపోతున్న రైతన్నలు
- బరిగేలపల్లేలో ఎండిన వరి పంట పొలాలను సందర్శించిన టిఆర్ఎస్ నాయకులు

చిగురుమామిడి/ఏప్రిల్ 01(అక్షరం న్యూస్)

రైతులకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,మెట్ట ప్రాంతమైన చిగురుమామిడి మండలంలో సాగునీరు అందక వందలాది ఎకరాల పంట పొలాలు ఎండుతున్నాయని బాధిత రైతులను పట్టించుకునే నాధుడే లేడని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ధ్వజమెత్తారు.బుధవారంచిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని బరిగెలపల్లెలో విద్యుత్ కోతలతో పాటు,సాగునీరు అందక ఎండిపోయిన పంట పొలాలను బాధిత రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పరిశీలించారు.పంటలు ఎండిపోయిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మామిడి అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు మంజూరు చేసిన కోట్లాది రూపాయలు కేవలం అంకెలతో,కాగితాలకే పరిమితమయ్యాయి అని మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ రైతుల సమస్యను చూసి చలించిపోయి గౌరవెల్లి ప్రాజెక్టును 90శాతం పూర్తి చేసి కొంత ప్రాంతానికి సాగునీరు అందించి రైతులను ఆదుకుందన్నారు.ప్రాజెక్టు పూర్తి చేయకుండా కాంగ్రెస్ నాయకులతో కేసులు వేయించి అడ్డుకున్నారని మండిపడ్డారు.వరి,మొక్కజొన్న పంటలు సాగునీరందక ఎండిపోతున్న కనీసం మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.గ్రామాల్లో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు ఎండిన వరి,మొక్కజొన్న పంటలు కనిపించడం లేదని అంజయ్య ప్రశ్నించారు.మొంతా తుఫాన్ తో కారణంగా పెద్ద ఎత్తున రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి ఎకరాకు 50వేలు ఇచ్చి ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలుమార్లు కోరిన రూపాయి బిళ్ళ ఇవ్వలేదని మండిపడ్డారు.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ రైతులను దగా చేసిందన్నారు.రైతు భరోసా వేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులపాలు చేస్తుందన్నారు.ఇప్పటికైనా ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50వేల రూపాయల పరిహారం అందజేసి ఆదుకోవాలని, వెంటనే సాగునీరు అందించేలా కాలువలు పూర్తి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేష్,ఉప సర్పంచ్ వడ్లకొండ నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు మంద శ్రీనివాస్,రైతులు బరిగెల సంపత్ ,కూన సురేష్,పెసరి స్వామి,బరిగెల సదానందం,బరిగెల స్వామి, బరిగెల శ్రీకాంత్, పెసరి సదానందం,బరిగేల లక్ష్మణ్,అన్నవేని మల్లయ్య, మహేష్, పెసరు కుమార్, బరిగెల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలకోసం ఆమరణ దీక్షకూ టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధం

- జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏ ఉద్యమమైనా రెడీ
- దశల వారీ పోరాటానికి ఫెడరేషన్ కార్యాచరణ..
- అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇతర సమస్యలపైనా పోరాటం
- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 1/ అక్షరం న్యూస్ -: జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్- హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దీనిలో భాగంగా ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమవుతోందని వెల్లడించారు. ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఇండ్ల స్థలాల సాధన కోసం దశల వారీ పోరాటాలు చేపడుతామని తెలిపారు. తొలుత సంతకాల సేకరణతో కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతామని అన్నారు. ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు, మంత్రుల క్యాంపు కార్యాలయాలు, కలెక్టరేట్ ముట్టడి, అంతిమంగా ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతామని వెల్లడించారు. అలాగే అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, స్కూల్, కళాశాలల ఫీజుల్లో రాయితీ... తదితరాంశాలపై కూడా సమావేశం చర్చించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న హెల్త్ కార్డులు అత్యవసర పరిస్థితుల్లో ఏరకంగానూ జర్నలిస్టులకు ఉపయోగపడటం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు సైతం హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ల విషయంలో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక కార్డులు ఇస్తున్నామని ప్రకటిస్తూనే... మరోవైపు నిబంధనల పేరుతో ప్రభుత్వం కొర్రీలు పెడుతోందని తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల కార్డులు ఉంటే వాటిని 44 వేలకు పెంచుతున్నట్లు ప్రకటిస్తూ... అర్హతలు, నిబంధనల పేరుతో కోత విధించే చర్యలు ఏమాత్రం సహించరానివని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కొనసాగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ కొనసాగే నిరసన కార్యక్రమాలు అన్నింటికీ జర్నలిస్టులు జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం ఇండ్ల స్థలాల కోసం ఇటీవల 14 రోజుల పాటు రిలే నిరాహార దీక్ష చేసిన సంఘం సభ్యుడు కొరకొప్పుల రాంబాబును జిల్లా కమిటీ సన్మానించింది. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవి కిరణ్, టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ బాలకృష్ణ, నలుబోల మధుశ్రీ, జిల్లా సహాయ కార్యదర్శులు కూరాకుల గోపి, జక్కంపూడి కృష్ణ, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గణేష్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులు తురగ మూర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దగ్గుబాటి మాధవరావు, నూకల రామచంద్రమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు షేక్ జానీ పాషా, కొత్త యాకేష్, మోహన్ రావు, బంకా వెంకటేశ్వర్లు, కె అచ్చిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. ఆధ్వర్యంలో వృద్ధ, అనాథ, మానసిక వికలాంగ ఆశ్రమాలలో అన్నదానం




ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 1/ అక్షరం న్యూస్

స్థానిక స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం “ఆరోహన్ - 2026” లో భాగంగా ఖమ్మం నగరంలోని పలు వృద్ధ, అనాథ, మానసిక వికలాంగ గృహాలలో బుధవారం అన్నదానం నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థులు విద్య, సాంకేతికత, కళాత్మక వేడుకలతో పాటు సేవాగుణం అలవర్చుకొనే క్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యాదానం ద్వారా మానసికంగా సంతృప్తి చెందుతున్నప్పటికి అన్నదానం ద్వారా ఆత్మసంతృప్తి చెందుతున్నట్లు అభిప్రాయపడ్డారు. వారి ప్రేమ మరియు పరామర్శతో జీవితంలో మర్చిపోలేని అనుభూతిని ఆస్వాదించినట్లు తెలిపారు.

వివిధ ఆశ్రమాలను సందర్శించి వారి అనుభవాలను పంచుకోవడం ద్వారా తమ సమస్యలను మరచిపోయి వారి ఆనందంలో మమేకమైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా” జి. ధాత్రి తెలిపారు. సామాజిక భాద్యతలో సేవా కార్యక్రమాలు ముందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్తులను చేయడం ద్వారా వారికి సేవాగుణంతో పాటు సమాజం పట్ల అవగాహన కలుగుతుందని కళాశాల వైస్ఛైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డా” జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో బల్లేపల్లిలోని మిషనరీస్ ఆఫ్ ఛారిటి బ్రదర్స్, కరుణగిరిలోని మిషనరీస్ ఆఫ్ ఛారిటి సిస్టర్స్, అల్లీపురంలోని దైవకృప ఆశ్రమం, ముస్తాఫనగర్‌లోని దుర్గాభవాని వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆరోహన్ - 2026 లో భాగంగా గురువారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో భాగమైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా” ఎ.వి.వి. శివ ప్రసాద్, కోఆర్డినేటర్ ఖాసిం పాషా, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- ప్రణాళిక అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం..
- రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 1/ అక్షరం న్యూస్ -:

రబీ (యాసంగి) సీజన్ 2025-26 నందు ఖమ్మం జిల్లాలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ 2025-26 లో ఖమ్మం జిల్లా పరిధిలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉంటుందని, రైస్ మిల్లర్లు కనీసం లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దింపుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి గన్ని సంచుల సేకరణ సమయంలో చెక్ చేసి నాణ్యత అంశం సర్టిఫై చేసిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. మిల్ పాయింట్ వద్దే గన్ని సంచుల నాణ్యత పరిశీలన ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం రవాణా సంబంధించి పెండింగ్ బకాయిల బిల్లు సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికిప్రతి ఒక్కరు సహకరించాలి

- ఛైర్మన్ కాపా చంద్రకళ
- మున్సిపల్ బిల్ కలెక్టర్ల్ తో సమావేశం..
- వైరా మున్సిపల్ ఛైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 1 /అక్షరం న్యూస్ -:

వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ బుధవారం మున్సిపల్ బిల్ కలెక్టర్ల్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ పన్నులు వసూలు విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఎక్కడ ఎలాంటి అవినీతి లేకుండా మంచి పేరు తెచ్చేందుకు మనందరం కృషి చేయాలని ఆమె వారికి సూచించారు. మున్సిపల్ ఆదాయం పెంచేందుకు ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని పన్నులు వసూల్లో నిర్లక్ష్యం ఆలస్యం చేయొద్దని చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ సూచించారు.

# 20 ఏళ్లుగా వెలగని వీధి దీపాలు

- 8 వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య కృషితో...
- విద్యుత్ కల నెరవేరిన శుభవేళ...
- 20 ఏళ్లుగా చీకటి వీధిలోనే...!
- వీధిలోని వాసులు...
- వీధిలైట్ల ఏర్పాటుకు కృషి చేసిన చిలకా చిన్నకోటయ్య కు ధన్యవాదాలు...

ఖమ్మం జిల్లా/ వైరా టౌన్/ ఏప్రిల్ 1 / అక్షరం న్యూస్ -:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు బంకు కాలనీ.. ఓ వీధిలో... వీధి దీపాలు లేక 20 ఏళ్లుగా.. ఆ వీధి విద్యుత్ కాంతుల వెలుగు జాడ లేక.. చీకట్లోనే ఉంది... ఆ వీధిలోని కుటుంబాలు. చుట్టూ ఉన్న చెట్టు పుట్టల నుండి.. విష సర్పాలు సంచారంతో బిక్కు బిక్కున జీవించాల్సిన పరిస్థితి వారిది. నూతనంగా ఎన్నికైన ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య వారు పడుతున్న ఇబ్బందులను. గుర్తించి.. మానవత్వంతో స్పందించారు.వీధి దీపాలు వెలిగే ఒదుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీధి దీపాల ఏర్పాటుకు కావలసిన సామాగ్రిని సమకూర్చారు. ఎట్టకేలకు చిలకా చిన్న కోటయ్య కృషితో... ఆ వీధిలో వీధి దీపాల వెలుగుతో... ఆ వీధి లోనే కుటుంబాల కళ్ళల్లో వెలుగు కాంతులు విరజిల్లాయి కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య వీధిలోని లైట్లను స్విచ్ ఆన్ చేసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు..

20 ఏళ్లుగా తాము పడుతున్న పరిస్థితిని గుర్తించి, సమస్యను పరిష్కరించి న కౌన్సిలర్ చిలకా చిన్నకోటయ్యకు ఆ వీధి కుటుంబాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..



## ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి వైరు చోరీ

ఒంగోలు,ఏప్రిల్1 ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం నాగంబొట్లపాలెంలో మంగళవారం అర్ధరాత్రి రెండు విద్యుత్ ట్రాన్‌ఫార్మర్ల సామాగ్రి చోరీకి గురైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సీహెచ్ మంగమ్మ, షరీఫ్ పొలాలలో వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు ధ్వంసం చేశారు. వాటిలో విలువైన రాగి తీగ, ఇంధనం, తదితర సామాగ్రి చోరీ చేసి పరారయ్యారు. ఉదయాన్నే మోటార్లు వేసేందుకు పొలాలకు వెళ్లిన రైతులు చోరీ విషయాన్ని గుర్తించి ఆందోళనకు గురయ్యారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరకుని పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాగితీగ కోసమే దొంగలు ఈ పనికి పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## చేనేతలకు ఇచ్చిన ఉచిత విద్యుత్ హామీ అమలు

**చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు**

**మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు**

**ఏటా ప్రభుత్వం 150కోట్ల భారం**

**వెల్లడించిన మంత్రి గొట్టిపాటి**

అమరావతి,ఏప్రిల్1 ఇచ్చిన హామీ మేరకు చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌అన్నారు. ఈ పథకం ద్వారా ఏటా ప్రభుత్వం రూ.150కోట్లు పైనే భరిస్తోందని మంత్రి వెల్లడించారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ జగన్ నాశనం చేసిన విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు తన అపార అనుభవంతో గాడిలో పెడుతున్నారని మంత్రి అన్నారు. 22 నెలలుగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ట్రూడౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. యువగళం పాదయాత్రలో చేనేతలకు నారా లోకేశ్ ఇచ్చిన హామీ నేటి నుంచి అమల్లోకి రానుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా చేనేతలు పడుతున్న కష్టాలను చూసిన లోకేశ్ వారికి ఇచ్చిన హామీని ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి చేర్చిందని తెలిపారు. జగన్ చేసిన నష్టాలను సరిదిద్దుతూనే రైతులు, చేనేతలు, ఆక్వా, సలూన్‌లకు సబ్సిడీలు ఇస్తున్నామని అన్నారు. వినూత్న ఆలోచనలతో సోలార్, విండ్, పంప్‌డ్ స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజెన్ విధానాలతో విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని తగ్గించుకుంటున్నామని తెలిపారు. బయట నుంచి విద్యుత్ కొనుగోళ్లు తగ్గించి.. చరిత్రలో లేని విధంగా రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి పెంచామని మంత్రి రవికుమార్ తెలిపారు. ఓల్టేజ్ సమస్యలు పరిష్కరించేందుకు పెద్దఎత్తున సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో విద్యుత్ సంస్కరణలు ఇంతటితో ఆగేవి కాదని.. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత వెసులుబాటు కల్పించేలా మార్పులు తీసుకొస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.ఇదిలావుంటే పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సీజన్ ప్రారంభమయ్యే నాటికి మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలు లేకుండా అవసరమైన అన్ని చర్యలూ చేపట్టినట్లు చెప్పారు. ఆర్డీఎస్ఎస్, పీఎం సూర్యఘర్, వ్యవసాయ విద్యుత్

కనెక్షన్లు, లోవోల్టేజీ సమస్యలపై సీపీడీసీఎల్, నెడ్‌క్యాప్ అధికారులతో సమీక్షించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొనుగోలు వ్యయం తగ్గించుకోవడానికి పునరుత్పాదక విద్యుత్ వినియోగం పెంచుకోవాలి. నియోజకవర్గానికి ఒక నమూనా సోలార్ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. విద్యుత్ వినియోగదారుల సంతృప్తస్థాయిని 90 శాతానికి పెంచాలని ఆదేశించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేసే దిశగా.. పీఎం సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేయాలని రవికుమార్ అన్నారు. 'ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సౌర విద్యుత్ కనెక్షన్లతో పాటు వేసవి ముగిసే నాటికి ప్రతి నియోజకవర్గంలో 6 వేల సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలి. ఆర్డీఎస్ఎస్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి. సీపీడీసీఎల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 11 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను తక్షణం ఇవ్వాలి. వినియోగదారుల అనుమతితో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## అదృశ్యమైన మహిళ దారుణ హత్య

**అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

చిత్తూరు,ఏప్రిల్1(పెద్దపంజాని మండల కేంద్రానికి చెందిన చంద్రమ్మ(35) అనే మహిళ దారుణ హత్యకు గురైంది. చంద్రమ్మ రెండు రోజుల నుంచి కనిపించడం లేదని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి మహిళ కోసం గాలించగా.. పలమనేరు రూరల్ మండలం జగమర్ల అటవీ ప్రాంతంలో చంద్రమ్మ మృతదేహం లభ్యమైంది. నగదు లావాదేవీలు కారణంగా ఈ హత్య జరిగినట్లు బంధువులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా గత కొన్నేళ్లుగా భర్తకు దూరంగా ఉంటోంది చంద్రమ్మ. పెద్దపంజానిలో టైలరింగ్ పని చేస్తూ చిట్టీల వ్యాపార లావాదేవీలు కొనసాగించేది. చంద్రమ్మ కనబడడం లేదని ఆమె బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారణలో ఆమె హత్య విషయం వెలుగులోకి వచ్చింది. చంద్రమ్మ హత్య స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

## ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

మూడు నెలలు ఎండలు, వడగాలులు తప్పవు

భారత వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్1: రాష్ట్రంలో ఈ వేసవి సీజన్ మొత్తం ఎండ మంట పుట్టించనుంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు పగటి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని వాతావరణ వాఖ హెచ్చరించింది. రానున్న మూడు నెలలకు దేశంలో వాతావరణ పరిస్థితులు, ఎండలు, వడగాడ్పులు, వర్షాలపై భారత వాతావరణ శాఖ(ఐఎండీ) బులెటిన్ విడుదల చేసింది. వచ్చే మూడు నెలలు రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారే అవకాశం ఉంది. ఏపీతోపాటు ఒడిశా, తెలంగాణలో కొంత భాగం, పశ్చిమ బెంగాల్, బిహార్, యూపీ, ఈశాన్య రాష్టాల్లో్ర పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుకానున్నాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంతకంటే తక్కువగా నమోదవుతాయి. ఈ మూడు నెలల్లో ఎక్కువ రోజులు వడగాడ్పులు వీయనున్నాయి. ఏప్రిల్‌లో సగటున మూడు, నాలుగు రోజులు, మే, జూన్ నెలల్లో పది, అంతకంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. రాత్రి వాతావరణం కూడా వేడిగానే ఉండనుంది. దేశంలోని 95 శాతం ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి.

ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. ఏప్రిల్‌లో రాష్ట్రంలోని గోదావరి జిల్లాలు తప్ప మిగిలిన ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఇక ఏప్రిల్‌లో ఈశాన్య రాష్టాల్రు తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. మార్చిలో సాధారణ వర్షపాతం 29.9 మిల్లీమీటర్లకుగాను 33.7 మిల్లీమీటర్లు నమోదైంది. 1901 నుంచి ఇప్పటి వరకు మార్చిలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోద వడం ఇది 32వ సారి. పసిఫిక్ మహాసముద్రంలో లానినా చివరిదశకు చేరుకుంది.

# విభజన హామీలు అమలు చేయాలి..

- తెలంగాణకు న్యాయం చేయండి..
- లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..
- బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి ..
- ఖమ్మం, పాలమూరును పట్టించుకోండి .. భద్రాచలం నుంచి ఆంధ్రా లో కలిసిన నాలుగు గ్రామపంచాయతీలను తిరిగి ఇచ్చేయండి..
- కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేసి, కేటీపీఎస్ విస్తరణ పై దృష్టి సారించాలని గళమెత్తిన రామసహాయం ..



న్యూ ఢిల్లీ / ఏప్రిల్ 1 / అక్షరం న్యూస్ –: : ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం--2014 అమలుపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో బుధవారం గళమెత్తారు. విభజన సమయంలో తెలంగాణ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సంస్థాగత, ఆర్థిక, మౌలిక రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

### హామీలు కాగితాలకే పరిమితం కావద్దు..

విభజన చట్టంలో తెలంగాణ అభివృద్ధి కోసం అనేక హామీలు, కట్టుబాట్లు ఉన్నప్పటికీ, వాటి అమలు ఇంకా పూర్తికాలేదని రఘురాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హామీలు కాగితాలకే పరిమితం కాకుండా

అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయి విద్యాసంస్థలు అవసరం..

తెలంగాణలో ఎన్ఐటి , ఐఐఎం , ఐఐఎస్ఇఆర్ , సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థలను జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సూచించారు.

పారిశ్రామికాభివృద్ధి, ఐటీ విస్తరణ..

ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలని, హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా ఉన్నందున దాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### ఖమ్మం జిల్లా ప్రస్తావన..

మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) కింద రావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఇంకా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఎప్పుడు..?

సెక్షన్ 93 ప్రకారం బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు హామీ ఇంకా నెరవేరలేదని పేర్కొంటూ దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.

### నీటి వనరులపై న్యాయం..

గోదావరి, కృష్ణా నదులు తెలంగాణలోనే అత్యధికంగా ప్రవహిస్తున్నందున, రెండు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నది యాజమాన్య బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరారు.

కేటీపీఎస్ కు సంబంధించి..

కేటీపీఎస్ థర్మల్ పవర్ స్టేషన్‌కు అదనంగా 825 మెగావాట్ల సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని సూచించారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి

రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) కోసం.. అదనపు నిధులు కేటాయించాలని కోరారు.

### కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ కావాల్సిందే..

వరంగల్‌కు విమానాశ్రయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, కొత్తగూడెం మరియు ఆదిలాబాద్/పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

లి మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు.

### భద్రాచలం గ్రామాల సమస్యపై..

రెండో సవరణలో భద్రాచలం అసెంబ్లీ పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని కోరారు.

### ఏపీ సోదర, సోదరీమణులారా..

### అది బ్లాక్ డే కాదు

రెండు రాష్ట్రాల అభివృద్ధికి చక్కటి అవకాశం..

ఆంధ్రప్రదేశ్ సోదర సోదరీమణులారా.. అని పేర్కొని ప్రత్యేకంగా విన్నపం చేస్తూ... రాష్ట్ర విభజనను ఒక చీకటి రోజుగా చూడవద్దని సూచించారు. ఇది రెండు రాష్ట్రాల అభివృద్ధికి గొప్ప అవకాశమని పేర్కొన్నారు.

### సమాన న్యాయం చేయాలి..

ఆంధ్రప్రదేశ్‌కు అదనపు నిధులు ఇవ్వడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే అదే విధంగా తెలంగాణ అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# పారాక్వాట్ గడ్డిమందు అమ్మితే కఠిన చర్యలు: మంత్రి తుమ్మల

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 1/ అక్షరం న్యూస్ –: రాష్ట్రంలో అత్యంత ప్రమాదకరమైన గడ్డిమందుగా గుర్తించబడిన పారాక్వాట్ వినియోగం నియంత్రించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో పారాక్వాట్ గడ్డిమందును నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ ఉత్తర్వులు నేటి నుండి అమలులోకి వచ్చి, తదుపరి 60 రోజులపాటు పారాక్వాట్ గడ్డిమందు అమ్మకాలపై పూర్తి నిషేధం అమల్లో ఉంటుందని వెల్లడించారు. బుధవారం వ్యవసాయ, ఉద్యాన శాఖ, ఆయిల్?ఫెడ్?అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పారాక్వాట్ గడ్డిమందు వరి, పత్తి, మొక్కజొన్న, ద్రాక్ష కూరగాయల సాగులో కలుపు నియంత్రణ కోసం విస్తృతంగా ఉపయోగిస్తున్నప్పటికీ, ఇది అత్యంత విషపూరితమైనదని పేర్కొన్నారు. ఈ మందు పొలాల్లో పిచికారి చేసే సమయంలో చర్మంపై కానీ కళ్లలో పడటంతో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడటంతో పాటు మరణాలు కూడా సంభవిస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా, క్షణికావేశం లేదా ప్రమాదవశాత్తు దీనిని తాగడంతో రాష్ట్రంలో ఇప్పటివరకు 1167 మరణాలు నమోదైనట్లు వైద్య విభాగం వెల్లడించిందన్నారు. దీనికి సమర్థమైన విరుగుడు మందు లేకపోవడం కూడా మరణాల సంఖ్య పెరగడానికి కారణమని వివరించారు. పారాక్వాట్ మనిషి శరీరంలోకి ప్రవేశించినపుడు జీర్ణకోశ, శ్వాసకోశ, నాడీ వ్యవస్థలను తీవ్రంగా ప్రభావితం చేసి, శరీర అవయవాలు క్రమంగా పనిచేయకుండా చేస్తుందన్నారు. ఇది మనుషుల ఆరోగ్యానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్రమైన హానిని కలిగిస్తుందని పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలో పారాక్వాట్ గడ్డిమందు అమ్మకాలు, నిల్వలు, పంపిణీ మరియు వినియోగంపై తక్షణ నిషేధం విధించినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్ వేదికల ద్వారా పారాక్వాట్ విక్రయాలను కూడా పూర్తిగా నిలిపివేయడానికి విజిలెన్స్, సైబర్ క్రైమ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ఈ గడ్డిమందు అమ్మకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులందరూ పారాక్వాట్ గడ్డిమందుకు బదులుగా ప్రత్యామ్నాయ గడ్డిమందులను వినియోగించాలని సూచించారు.బి

లి బిలిఅకాల వర్షాలకు 31 వేల ఎకరాల పంట నష్టంలిబి

బిరాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు 86 మండలాలలో 31,504 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేసారు. ఇందులో మొక్కజొన్న 15,991 ఎకరాలు, వరి 7,839 ఎకరాలు, నువ్వులు 787 ఎకరాలు, పొద్దుతిరుగుడు 153



ఎకరాలు మరియు జొన్న 298 ఎకరాలలో నష్టం సంభవించినట్లు అధికారులు తెలిపారు. పూర్తి వివరాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. యూరియా నిల్వలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని వ్యవసాయశాఖ సెక్రటరీని సూచనలు చేశారు. ఇటీవల వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్, ఢిల్లీలోని కేంద్ర అధికారులను కలవడంతో రాష్ట్రానికి ఏప్రిల్ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించిందని తెలిపారు. ఇందులో దేశీయంగా ఉత్పత్తి అయ్యే యూరియాలో ఆర్?ఎఫ్?సీఎల్ కంపెనీ నుండి 63,020, క్రిబ్?కో నుంచి 18 వేలు, స్పైసిక్?9,500, ఆర్సీఎఫ్?తాల్?5300, ఇఫ్?కో 32,500, ఎంసీఎఫ్?ఎల్?2వేలు, జీఎస్?ఎఫ్?సీ 2 వేలు, ఆర్సీఎఫ్?ట్రమ్?బే 1000, ఎంఎప్?ఎల్?100 మొత్తం1,33,420 మెట్రిక్ టన్నులు, దిగుమతి చేసుకునే యూరియాలో సీఐఎల్?కంపెనీ నుండి11 వేలు, ఐపీఎల్?జీసీవీఎం మంగళూరు 31 వేలు, క్రిబ్?కో 11,500, ఎన్?ఎఫ్ ఎల్?వైజాగా 13,200 మొత్తం 66,700 మెట్రిక్ టన్నులు కేటాయించినట్లు తెలిపారు. అధికారులు పై కంపెనీలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కేటాయించిన యూరియా ఈ నెలలోనే రాష్ట్రానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రెండు నెలలు కూడా నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి వచ్చేలా, కేంద్ర అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. యూరియా పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. అదేవిధంగా యూరియా యాప్ ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు నేరుగా లబ్ధి చేకూరేలా అమలు విధానాన్ని మార్చడానికి సాధ్యసాధ్యాలు పరిశీలించి, ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.బి

లి బిలిప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు రైతులకు అవగాహన సదస్సులు :లిబి

బిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రేపటి నుండి జరిగే గ్రామసభలలో వ్యవసాయ అధికారులు పాల్గొని వ్యవసాయ యాంత్రీకరణలో రైతులకు ఉపయోగపడేవిధంగా సబ్సిడీ విధానంపై సలహాలు, సూచనలు తీసుకోవడంతోపాటు ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా రైతులకు సేంద్రియ వ్యవసాయం, పంటమార్పిడి ప్రాముఖ్యత, మట్టి నమూనా పరీక్షలు పారాక్వాట్ గడ్డిమందు నిషేధంపై అవగాహన, అనుమతిలేని హెచ్?టీ పత్తి విత్తనాల కొనుగోళ్లు చేయకుండా అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 2 నుండి జరిగే ఈ గ్రామసభలలో వ్యవసాయశాఖ తరపున చేపట్టే అవగాహన కార్యక్రమలు విజయవంతం చేసేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖ నుండి రాష్ట్రస్థాయి అధికారులను 32 జిల్లాలకు నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకారంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వచ్చే రెండు నెలల్లో ప్రతి రెవిన్యూ గ్రామం నుంచి ఇద్దరు కానీ ముగ్గురు యువకులకు నేల ఆరోగ్యం పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిది లోని 31 రైతు విజ్ఞాన కేంద్రాలు, 15 పరిశోధనా సంస్థల్లో సుమారు 30 వేల మంది వాలంటీర్లకి ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఏ పంటలు వేస్తే రైతులకు మెరుగైన ఆదాయం వస్తుందో రైతులకు అవగాహన కలుగుతుందని దీంతో పంటల మార్పిడి కి ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కొడంగల్ నియోజక వర్గం నుండి సాయిల్ హెల్త్ వాలంటేర్లను ఎంపిక చేసి వారికి, అన్ని జిల్లాల వ్యవసాయ అధికారులకు ఏప్రిల్ 6, 7 న ఇక్రిశాట్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కోకో నట్ డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. వికారాబాద్, నారాయణపేట జిల్లాలో ఆయిల్ పామ్ ను ప్రోత్సహిస్తే ముఖ్యమంత్రి కోరిన విధంగా కొడంగల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి వీలుంటుందని అన్నారు. అదేవిధంగా గద్వాల్ జిల్లాలోని బీచుపల్లిలో గల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# వేసవిలో ఎండ వేడి, ఎండ దెబ్బను తప్పించుకోవాలంటే.. జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి...



వేసవి కాలం మొదలవడంతో వడగాలుల తీవ్రత పెరిగి శరీరంపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువవుతున్నాయి. ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతలు వరుసగా కొన్ని రోజులు కొనసాగితే శరీరం తన అంతర్గత ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడానికి ఎక్కువగా శ్రమిస్తుంది. చెమట పట్టడం, రక్త ప్రసరణ పెరగడం ద్వారా శరీరం చల్లబడేందుకు ప్రయత్నిస్తుంది. అయితే రోజువారీ అలవాట్లలో కొన్ని పొరపాట్లు ఈ ప్రక్రియను మరింత కష్టతరం చేస్తాయి. ఒక అధ్యయనం ప్రకారం వడగాలులు ముఖ్యంగా వృద్ధులు, పిల్లల్లో మరణాల ముప్పును పెంచడంతో పాటు ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలకు కూడా కారణమవుతాయి. కాబట్టి హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలను నివారించాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు.

### మధ్యాహ్నం తరువాత బయటకు వద్దు..

వడగాలుల సమయంలో ఎక్కువగా జరిగే పొరపాటు నీరు తక్కువగా తాగడం. చెమట ద్వారా శరీరం ఎక్కువ నీటిని కోల్పోతుంది. ఈ నీటిని భర్తీ చేయకపోతే డీహైడ్రేషన్ సమస్య వస్తుంది. దీని వల్ల తల తిరగడం, తలనొప్పి, అలసట, దృష్టి లోపం వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి రోజంతా తరచుగా నీరు తాగడం అవసరం. అలాగే మధ్యాహ్నం, ఆ తరువాతి గంటలు రోజులో అత్యధిక ఉష్ణోగ్రతలు ఉండే సమయం. ఈ సమయంలో ఎక్కువసేపు బయట గడపడం హీట్ సంబంధిత సమస్యల ముప్పును పెంచుతుంది. వీలైనంత వరకు ఈ సమయంలో బయటకు వెళ్లకుండా, చల్లని ప్రదేశాల్లో ఉండటం మంచిది. అదే విధంగా దుస్తులు కూడా శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. బిగుతైన దుస్తులు, గాఢ రంగులు వేడిని ఎక్కువగా నిల్వ చేస్తాయి. దీంతో చర్మానికి గాలి సరిగా అందదు. తేలికపాటి, లూజ్‌గా ఉండే, లైట్ కలర్ దుస్తులు ధరించడం ద్వారా శరీరం సులభంగా చల్లబడుతుంది.

### ఆహారం మానేయకూడదు..

అంతేకాకుండా చెమట, కండరాల నొప్పులు, వికారం, తల తిరగడం వంటి లక్షణాలు శరీరం వేడిని తట్టుకోలేకపోతున్న సంకేతాలు. ఈ లక్షణాలను చాలా మంది నిర్లక్ష్యం చేస్తారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి తీవ్రమై హీట్ స్ట్రోక్‌కు దారితీయవచ్చు. కనుక ఈ లక్షణాలను గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే కాఫీ, మద్యం వంటి పానీయాలు శరీరంలో నీటి నష్టాన్ని పెంచుతాయి. దీంతో డీహైడ్రేషన్ మరింత పెరుగుతుంది. వీటి బదులు నీరు, తాజా జ్యూసులు, ఎలక్ట్రోలైట్ పానీయాలు తీసుకోవడం మంచిది. ఎండలో ఆకలి తగ్గడం సహజం. కానీ పూర్తిగా ఆహారం మానేయడం సరైంది కాదు. శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోతే శక్తి తగ్గిపోతుంది. పండ్లు, కూరగాయలు, నీరు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వంటివి చేయాలి. ఎక్కువ వేడి ఉన్న సమయంలో కఠినమైన వ్యాయామం లేదా శారీరక శ్రమ చేయడం శరీర ఉష్ణోగ్రతను వేగంగా పెంచుతుంది. అవసరమైతే ఉదయం లేదా సాయంత్రం సమయంలో మాత్రమే వ్యాయామం చేయడం సురక్షితమని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు వేడికి ఎక్కువగా ప్రభావితమవుతారు. వీరిని వేడి ప్రదేశాల్లో ఉంచడం, నీరు తాగించకపోవడం ప్రమాదకరం. వీరు ఎప్పుడూ చల్లని ప్రదేశాల్లో ఉండేలా చూసుకోవాలి.

### వడగాలులతో తీవ్రమైన ముప్పు..

వడగాలులు ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగించవచ్చు. అయితే సాధారణ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ ముప్పును తగ్గించవచ్చు. తగినంత నీరు తాగడం, ఎండలో బయటకు వెళ్లడాన్ని తగ్గించడం, సరైన దుస్తులు ధరించడం, శరీరం ఇచ్చే సంకేతాలను గమనించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. రోజువారీ అలవాట్లలో చిన్న మార్పులు చేసుకుంటే, అధిక ఉష్ణోగ్రతలను శరీరం సులభంగా తట్టుకోగలదు. జీవనశైలిలో ఈ మార్పులు చేసుకోవడం వల్ల హీట్ స్ట్రోక్ కు గురి కాకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చునని వైద్యులు తెలియజేస్తున్నారు.

# మెదడుకు అసలైన విశ్రాంతి ఇవ్వడం అంటే ఏంటి.. ఏం చేయాలి..?



ఇప్పటి వేగవంతమైన జీవనశైలిలో చాలామంది మానసికంగా అలసిపోయాం అని చెబుతుంటారు. అయితే ఈ అనుభూతి నిజమైన అలసట కాకపోవచ్చు. ఎక్కువ సందర్భాల్లో అది జ్ఞానాత్మక ఒత్తిడి (కాగ్నిటివ్ ఓవర్లోడ్) అయి ఉండవచ్చు. ఉదయం లేవగానే మెదడు సమాచారం ప్రాసెస్ చేయడం ప్రారంభిస్తుంది. నోటిఫికేషన్లు, మెసేజ్‌లు, సంభాషణలు, పనుల గడువులు, చుట్టూ ఉండే శబ్దం, డిజిటల్ కంటెంట్ వంటివన్నీ దృష్టిని ఆకర్షిస్తాయి. శారీరక అలసటలా ఇది స్పష్టంగా కనిపించదు. మెదడు ఇప్పటికే తీసుకున్న సమాచారాన్ని ప్రాసెస్ చేయకముందే మరిన్ని ఇన్‌పుట్‌లను స్వీకరిస్తూనే ఉంటుంది. ఈ నిరంతర ఉద్దీపన ప్రభావం కాలక్రమేణా బయటపడుతుంది. దృష్టి లోపించడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం, చిరాకు, సృజనాత్మకత తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలా మంది దీనిని మెంటల్ డ్రెయిన్ గా భావించినా, అసలు కారణం మెదడుపై అధిక సమాచారం భారం పడటమే.

### నిరంతరం పనిచేయదు..

మనిషి మెదడు నిరంతరం పని చేయండానికి రూపొందించబడలేదు. శరీర కండరాలకు విశ్రాంతి అవసరమైనట్లే, మెదడుకూ విరామం అవసరం. ఈ విరామాలు సమాచారాన్ని సరిచేయడానికి, భావోద్వేగాలను నియంత్రించడానికి, ఆలోచనలను క్రమబద్ధం చేయడానికి సహాయపడతాయి. అయితే చాలామంది సోషల్ మీడియా స్క్రోలింగ్ లేదా టీవీ చూడడాన్ని విశ్రాంతిగా భావిస్తారు. కానీ ఇవి కూడా మెదడును ఉద్దీపన చేస్తాయి. చిత్రాలు, శబ్దాలు, సమాచారం వంటివి మెదడును పనిచేయించే కారణంగా, ఇది నిజమైన విశ్రాంతి కాదని నిపుణులు చెబుతున్నారు.

### ఏం చేయాలి..

మెదడుకు నిజమైన విశ్రాంతి ఇవ్వాలంటే ఉద్దేశపూర్వకంగా నిశ్శబ్ద సమయాన్ని కేటాయించాలి. నిశ్శబ్దంగా కూర్చోవడం, శ్వాసపై దృష్టి పెట్టడం, ధ్యానం చేయడం, ప్రకృతిలో గడపడం, లేదా ఎలాంటి అంతరాయం లేకుండా ఆలోచనలను స్వేచ్ఛగా ప్రవహించనివ్వడం వంటి చర్యలు మెదడును రీసెట్ చేయడంలో సహాయపడతాయి. అదేవిధంగా నాణ్యమైన నిద్ర కూడా మానసిక శక్తిని పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మెదడుకు సరైన విశ్రాంతి లేకుండా నిరంతరం పని చేయిస్తే శరీరం స్ట్రెస్ హార్మోన్లను విడుదల చేస్తూనే ఉంటుంది. దీని వల్ల నర వ్యవస్థ ఎప్పుడూ అప్రమత్త స్థితిలో ఉంటుంది. ఈ ఒత్తిడి తక్కువగా అనిపించినా, దీర్ఘకాలంలో మానసిక, శారీరక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో చిరాకు, మతిమరుపు, భావోద్వేగ అలసట వంటి సమస్యలు పెరుగుతాయి. మరోవైపు సమయానుకూలంగా విరామాలు తీసుకుంటే దృష్టి పెరుగుతుంది, భావోద్వేగ స్థిరత్వం మెరుగుపడుతుంది, సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగల సామర్థ్యం పెరుగుతుంది

### అలా చేయడం సోమరితనం కాదు..

ఎప్పుడూ బిజీగా ఉండడాన్ని గొప్పగా భావించే సమాజంలో కొంతసేపు ఆగడం చాలా మందికి అసౌకర్యంగా అనిపిస్తుంది. విశ్రాంతి తీసుకుంటే పనితీరు తగ్గుతుందని భావిస్తారు. కానీ నిజానికి ఇది తప్పు అభిప్రాయమని నిపుణులు చెబుతున్నారు. లోతైన విశ్రాంతి సోమరితనం కాదు, అది మెదడుకు అవసరమైన మద్దతు. శారీరక శ్రమ తర్వాత కండరాలు ఎలా పునరుద్ధరించబడతాయో, అలాగే మెదడుకూ విశ్రాంతి అవసరం. సరైన విశ్రాంతి తీసుకున్నప్పుడు, మనుషులు మరింత ఉత్సాహంతో, స్పష్టమైన ఆలోచనలతో, మెరుగైన పనితీరుతో తిరిగి పనిలోకి ప్రవేశిస్తారని నిపుణులు సూచిస్తున్నారు.

# చెమటతో ఇబ్బంది పడుతున్నారా? ఈ ముఖ్య విషయాలు తెలుసుకోండి



చెమట పట్టడం మన శరీరానికి సహజమైన ప్రక్రియ. వ్యాయామం చేసినప్పుడు లేదా వేడి వాతావరణంలో ఉన్నప్పుడు చెమట పట్టడం సాధారణమే. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే సహజ విధానం. అయితే కొంతమందికి అధికంగా చెమట పడుతుంది. దీనిని నిర్లక్ష్యం చేయకూడదు. కొన్ని సందర్భాల్లో ఇది అంతర్గత ఆరోగ్య సమస్యకు సంకేతం కావచ్చు. శరీరంలో ఉన్న చెమట గ్రంథులు శరీరాన్ని చల్లగా ఉంచేందుకు చెమటను ఉత్పత్తి చేస్తాయి. కానీ కొన్ని పరిస్థితుల్లో ఈ ప్రక్రియ ఎక్కువగా జరుగుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలు లేదా మందుల వల్ల చెమట ఎక్కువగా పట్టవచ్చు. ఇలాంటి పరిస్థితిని 'హైపర్ హైడ్రోసిస్' అంటారు. వేడి లేకపోయినా లేదా శారీరక శ్రమ లేకపోయినా అధికంగా చెమట పడుతుంది. ఇది రోజువారీ పనులకు ఇబ్బంది కలిగించడమే కాకుండా అసౌకర్యంగానూ అనిపిస్తుంది.

### అధిక చెమటకు కారణాలు:

హార్మోన్ల మార్పులు
ఒత్తిడి, ఆందోళన
కొన్ని మందుల ప్రభావం
థైరాయిడ్ వంటి ఆరోగ్య సమస్యలు
జన్యుపరమైన కారణాలు

చెమటను తగ్గించడానికి మొదట ప్రత్యేక లోషన్లు లేదా యాంటీ-పర్స్పిరెంట్లు ఉపయోగిస్తారు. అవి పనిచేయకపోతే మందులు లేదా ఇతర చికిత్సలు అవసరం కావచ్చు. తీవ్రమైన సందర్భాల్లో శస్త్రచికిత్స కూడా సూచించవచ్చు.

### చెమట పడటం వల్ల లాభాలు కూడా ఉన్నాయి:

చర్మంలోకి చొచ్చుకుపోయిన కాలుష్యం, విషపదార్థాలను చెమట బయటకు పంపుతుంది. చెమట పట్టడం వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకుని, వాటిలో ఉండే మలినాలు, బ్యాక్టీరియా బయటకు పోయి చర్మం లోపలి నుంచి శుభ్రమవుతుంది. ఇది చర్మానికి తేమను కూడా అందిస్తుంది. రక్తప్రసరణ మెరుగై శరీరానికి ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. చెమట పట్టడం సహజమైనదే అయినప్పటికీ, అధికంగా చెమట పడితే దాన్ని నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం మంచిది.

# గర్భధారణ సమయంలో మహిళలు ఒత్తిడిని తగ్గించుకోవాలి.. లేదంటే శిశువుకు ఇబ్బందే..



గర్భధారణ మహిళల జీవితంలో ఆనందకరమైన దశ అయినప్పటికీ, ఇది భావోద్వేగ, శారీరక ఒత్తిడికి కూడా కారణమవుతుంది. గర్భధారణ సమయంలో దీర్ఘకాలిక ఒత్తిడి నిద్రలేమి, అధిక రక్తపోటు, ఆకలి తగ్గడం వంటి సమస్యలకు దారితీస్తుంది. అంతేకాకుండా ముందస్తు ప్రసవం (ప్రి-టర్మ్ బర్త్), తక్కువ బరువుతో శిశువు జననం వంటి ప్రమాదాలకూ కారణమవుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అందువల్ల ఒత్తిడిని నియంత్రించడం ప్రీనేటల్ కేర్‌లో కీలక భాగంగా మారింది. గర్భధారణ అనేది శారీరకంగా మాత్రమే కాదు, మానసికంగా కూడా మార్పులు తీసుకువచ్చే ప్రయాణం. హార్మోన్ల మార్పులు, శరీర అసౌకర్యం, శిశువు ఆరోగ్యం, ప్రసవంపై ఆందోళనలు వంటివి ఒత్తిడికి కారణమవుతాయి. కొంతమేర ఒత్తిడి సహజమైనదే అయినప్పటికీ అధిక ఒత్తిడి తల్లి, గర్భంలోని శిశువుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.


### నాణ్యమైన నిద్ర ఉండాలి..

దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల కార్టిసోల్, అడ్రినలిన్ వంటి హార్మోన్లు అధికంగా విడుదలవుతాయి. ఇవి తల్లి ఆరోగ్యంపై ప్రభావం చూపడంతో పాటు పరోక్షంగా శిశువు అభివృద్ధిని కూడా ప్రభావితం చేస్తాయి. నిద్రలేమి, రక్తపోటు పెరగడం, ఆకలి తగ్గడం వంటి సమస్యలు కలుగుతాయి. అలసట పెరిగే కొద్దీ ఒత్తిడి కూడా పెరుగుతుంది. కనుక నిద్రకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యులు సూచిస్తున్నారు. రోజుకు కనీసం 7 నుంచి 9 గంటల నాణ్యమైన నిద్ర అవసరం. అవసరమైతే పగటిపూట చిన్నపాటి విశ్రాంతి తీసుకోవడం మంచిది. నిద్రకు ముందు రిలాక్సేషన్ అలవాట్లు ఏర్పరుచుకోవడం చక్కటి ఉపశమనాన్ని ఇస్తుంది. అలాగే సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటే మూడ్ కూడా స్థిరంగా ఉంటుంది.

### శారీరకంగా చురుగ్గా ఉండాలి..

చిన్న పరిమాణాల్లో తరచుగా ప్రోటీన్లు, ధాన్యాలు, పండ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల అలసట, చిరాకు తగ్గి ఒత్తిడి తగ్గుతుంది. తగిన విశ్రాంతి తీసుకుంటూనే శారీరకంగా చురుకుగా ఉండాలి. డాక్టర్ సూచించిన వ్యాయామాలతో పాటు నడక, ప్రీనేటల్ యోగా, స్ట్రెచింగ్ వంటి కార్యకలాపాలు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇవి ఎండోర్ఫిన్స్ విడుదలకు సహాయపడి మానసిక ప్రశాంతతను పెంచుతాయి. వీటితో పాటు భర్త, కుటుంబ సభ్యులు లేదా వైద్యులతో మాట్లాడటం ద్వారా భావోద్వేగ ఒత్తిడి తగ్గుతుంది. ప్రసవం, శరీర మార్పులు, శిశువు సంరక్షణపై ఉన్న భయాలను వారితో పంచుకోవడం మంచిది. ఎక్కువ ఆందోళన, నిరాశ, నిద్రలేమి వంటి లక్షణాలు ఉంటే వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. అవసరమైతే వైద్యులను సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది. ఇది తల్లి, శిశువు ఇద్దరి ఆరోగ్యానికి ఉపయోగకరం. శాంతంగా ఉన్న తల్లి ఆరోగ్యకరమైన గర్భధారణకు సూచిక. అందువల్ల గర్భిణీలు విశ్రాంతికి సమయం కేటాయిస్తూ, తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం అత్యంత ముఖ్యమని వైద్యులు తెలియజేస్తున్నారు.

# వేసవిలో చెమటకాయలు వేధిస్తున్నాయా? ఈ ఇంటి చిట్కాలతో చెక్ పెట్టండి!




ఎండలు పెరుగుతున్న కొద్దీ చాలామందిని వేధించే ప్రధాన సమస్య చెమటకాయలు. చర్మ రంధ్రాలు పూడుకుపోయి చెమట బయటకు రానప్పుడు చెమటకాయలు ఏర్పడతాయి. పెద్దలతో పాటు పిల్లల్నీ ఈ సమస్య తెగ ఇబ్బంది పెడుతుంది. చెమటకాయల వల్ల కలిగే దురద, మంట నుంచి ఉపశమనం పొందడానికి ఈ కింది చిట్కాలు పాటిస్తే సరిపోతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### చెమటకాయల నివరాణకు ఇంటి చిట్కాలు:

గంధం పొడిలో కొద్దిగా పన్నీరు కలిపి ప్యాక్‌లా వేసుకోవాలి. ఇది చర్మాన్ని చల్లబరిచి, మంటను తగ్గిస్తుంది. ముల్తానా మట్టిలో నీళ్లు కలిపి చెమటకాయలు ఉన్నచోట రాసి, ఆరిన తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. ఇది చర్మంపై ఉన్న అధిక నూనెను, మురికిని తొలగిస్తుంది. కలబంద జెల్‌ను నేరుగా చెమటకాయలపై రాస్తే అందులోని యాంటీసెప్టిక్ గుణాలు చర్మాన్ని త్వరగా కోలుకునేలా చేస్తాయి. వేప ఆకులను నీటిలో మరిగించి, ఆ నీటితో స్నానం చేయడం వల్ల ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. లేదా వేపాకుల పేస్ట్‌ను కూడా చెమటకాయలు ఉన్న చోట రాసుకుంటే తగ్గుతాయి. ఒక కాటన్ క్లాత్ లో ఐస్ ముక్కలను చుట్టి చెమటకాయల మీద మెల్లగా రుద్దాలి. ఇది తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

వేసవిలో సాధ్యమైనంత వరకు వదులుగా ఉండే కాటన్ దుస్తులనే ధరించాలి. సింథటిక్ దుస్తులు చెమటను పీల్చుకోలేవు, దీనివల్ల సమస్య మరింత పెరుగుతుంది. రోజుకు రెండుసార్లు చల్లని నీటితో స్నానం చేయడం చాలా మంచింది. యాంటీ బ్యాక్టీరియల్ సోప్స్ వాడటం వల్ల చర్మం శుభ్రంగా ఉంటుంది. శరీరంలో వేడి తగ్గడానికి ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటివి తీసుకోవాలి. కెమికల్స్ ఎక్కువగా ఉండే సెంటెడ్ పౌడర్లకు దూరంగా ఉండాలి. అవసరమైతే డాక్టర్ సూచించిన మెడికేటెడ్ కూలింగ్ పౌడర్స్‌ను వాడొచ్చు.

# ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల !



హైదరాబాద్, ఏప్రిల్ 1 పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి, అప్పుడు జనం నిరాశతో లొంగిపోతారనే అమెరికా అనుసరిస్తున్న విధానం ప్రపంచ దేశాలకు గుదిబండగా మారాయి. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ కూడా రెచ్చిపోవడం దారుణం. ఇదే క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ దిగజారుతుండటం ఆందోళనకరం. మన ఆర్థిక వ్యవస్థ త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందన్న మోడీ లక్ష్యానికి గండిపడినట్లే. ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ కూడా ప్రపంచ దేశాల మీద ఆధారపడి నడుస్తోంది. దీనికితోడు చమురు దిగుమతులపై ప్రభావం కారణంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారయ్యింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 95కి పడిపోయింది. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి 2013లో డాలర్‌తో రూపాయి విలువ పోలిస్తే 62గా ఉండేది. రూపాయి విలువ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందని అప్పట్లో నిర్మలా సీతారామన్, మోడీ విమర్శించారు. ఇప్పుడు అంతా బాగుందని పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరం. డాలర్ పడిపోతున్న సమయంలో సైతం రూపాయి విలువ దిగజారడం, ఆసియా లోనే అత్యంత అధ్వాన స్థితికి చేరుకోవడం కేంద్రం వైఫల్యాన్ని చాటిచెప్పేదే. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక సూచీల వృద్ధి మందగించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తన తాజా నివేదికలో ప్రకటించింది. వాస్తవానికి యుద్ధం ప్రారంభానికి ముందే మన ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థితిలో ఉంది. దేశీయ ముడి చమురు పరిశ్రమ గత 24 నెలల్లో 20 నెలలు కుంచించుకుపోయింది. ప్రస్తుత ఎల్‌పిజి, పెట్రో ఉత్పత్తుల సంక్షోభానికి, తద్వారా ఆర్థిక రంగానికి ముప్పుగా పరిణమించిందనేది నిర్వివాదాంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండంకెల స్థాయిలో క్షీణిస్తున్నాయి. ఎగుమతులు గత కొన్ని నెలలుగా 5 శాతం నుండి 7 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేస్తున్నాయి.సరుకుల ఎగుమతులు 0.8 శాతం పతనమై 36.61 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమాసియా సంక్షోభం, అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు భారత తయారీ రంగానికి, ముఖ్యంగా ఐటి, ఫార్మా ఎగుమతులకు గొడ్డలి పెట్టుగా మారాయి. ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయిందని ఈ గణాంకాలన్నీ చెబుతూనే ఉన్నాయి. కేంద్రం చెబుతున్నట్టు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశ జిడిపి కనీసం 8 నుండి 9 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయాలి. వాస్తవంగా 5 శాతానికి మించదనేది నిపుణుల వాదనగా ఉంది. స్టాక్ మార్కెట్‌కు ఈ యేడాది 'బ్లాక్ ఇయర్'గానే మిగిలిపోయింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. విదేశీ పెట్టుబడిదారులు గత ఏడాది కాలంలో రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను అగాథంలోకి నెట్టేసింది. పశ్చిమాసియాలో అమెరికా–ఇజ్రాయిల్ రుద్దిన యుద్ధం మనదేశాన్ని గణనీయంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.2 శాతానికి ఎగిసి 10 నెలల గరిష్ట స్థాయికి చేరుకోవడం ప్రమాద ఘంటికగా చూడాలి. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ విద్యావంతులకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేక పోతోంది. ప్రభుత్వ విధానాలు కొన్ని కార్పొరేట్ సంస్థల లాభాలకూ, కుబేరుల సంపద పెరుగుదలకూ ఉపయోగపడుతున్నాయి. అసమానతలు తీవ్రమవుతున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం, చిన్న పరిశ్రమలు కునారిల్లడం ఇందుకు నిదర్శనం. వాస్తవ సమస్యలను గుర్తించి పరిష్కరించినప్పుడే దేశానికి నిజమైన ఆర్థిక పురోగతి సాధ్యం. ఇరాన్‌పై దాడుల తరువాత అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి విలువ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేము. మన దేశంలో రూ.51 లక్షల కోట్లు నష్టపోయినట్లు అంచనా, ఇంకా పతనం కొనసాగితే నష్టాలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి అమెరికా మాంద్యంలోకి వెళ్లేందుకు 37 శాతం అవకాశాలున్నట్లు పోలీ మార్కెట్ అంచనా వేసింది. కార్పొరేట్ కంపెనీలు పెరిగిన ఖర్చులను వినియోగదారుల మీద మోపితే ద్రవ్యోల్బణం పెరుగు తుంది, పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి అడుగేస్తారు, నియామకాలు తగ్గిపోతాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని ట్రంప్ ఎలా ముగిస్తాడో తెలియదు. స్వస్థి పలకటం అనివార్యం, అయితే అది అమెరికా నిర్దేశించినట్లు కాదు. ఇప్పుడు ఇరాన్ తన షరతులను ముందుకు తెస్తున్నది, ఇది ట్రంప్ కలలో కూడా ఊహించి ఉండడు.

# ఒంటిమిట్టలో ఘనంగా బ్రహ్మోత్సవాలు





### శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండరాముడు

ఒంటిమిట్ట,ఏప్రిల్1 ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండ రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తుచేసేది శివధనుర్భంగాలంకారం. సీతారాముల కల్యాణం రోజున ఉదయం ఈ అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఇకపోతే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదోరోజు మంగళవారం రాత్రి గరుడ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 నుండి వాహనసేవ వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. గరుత్మంతుడు శ్రీమహావిష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకఱ్ఱగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా, వాహనంగా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్యసూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండరామస్వామిని వహించి కదిలే తీరు సందర్శనీయమైనది. 108 దివ్య దేశాలలోనూ గరుడసేవ విశిష్టమైనది. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈఓలు ప్రశాంతి, శివప్రసాద్, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

### ఇక నేరుగా ఖాతాల్లో జీతాలు జమచేయనున్న ప్రభుత్వం

### వేలాది మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరే అవకాశం

హైదరాబాద్,ఏప్రిల్1: తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ధి చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది.ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ÷నాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారిపై ఒత్తిడి తెచ్చేవారు. టా÷–గ్గ÷ట్లు పూర్తికాకపోతే నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.

## మూడుముక్కలాటతో అమరావతికి ద్రోహం

### జగన్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి పెమ్మసాని

న్యూఢిల్లీ,ఏప్రిల్1: అమరావతి అంటే తనకు ఎమోషన్ అని.. అందుకే తెలుగులో మాట్లాడతున్నాని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. లోక్‌సభలో అమరావతి బిల్లుపై చర్చలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. బిల్లుపై మాట్లాడటం అమరావతి బిడ్డగా గర్విస్తున్నట్లు తెలిపారు. అమరావతి రైతులకు, మహిళలకు కేంద్రమంత్రి అభినందనలు తెలియజేశారు. రూపాయి ఖర్చు లేకుండా వేల ఎకరాలు అమరావతి కోసం సమీకరించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబుపై ప్రజలు పెట్టుకున్న నమ్మకమే అమరావతి అని వెల్లడించారు. అధికార వికేంద్రీకరణ పేరుతో వైసీపీ మూడు ముక్కలాట ఆడిందని కేంద్ర మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల విలువైన కాలాన్ని వృథా చేసిందన్నారు. ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పుకోలేని పరిస్థితిని వైసీపీ సృష్టించిందని మండిపడ్డారు. రైతుల కన్నీళ్లే ఈ చట్టానికి పునాదిగా మారాయన్నారు. రాష్ట్రంలో రాజకీయ అస్థిరత్వం ఉంటే పెట్టుబడులు రావని తెలిపారు. రాజధాని నిర్ణయం.. మార్పు.. కేంద్రం పరిధిలోనే ఉంటుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

పేర్కొన్నారు. రాజధాని లేకుండా ఇన్నేళ్లు రాష్ట్రం గడిపిందన్నారు. చంద్రబాబు ప్రతిపాదించిన అమరావతిని గత వైకాపా ప్రభుత్వం పక్కన పెట్టి మూడుముక్కలాట ఆడిందన్నారు. ఇందువల్ల వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. వారిని నిర్దాక్షిణ్యంగా అణచివేశారని అన్నారు. ఓ రకంగా ఇది సుదినమని అన్నారు.

## మంగళ్‌హాట్ గోదాముపై దాడి

- హోటళ్లకు చచ్చిన మేకల మాంసం
- కుళ్లిన పది టన్నుల మాంసం స్వాధీనం

హైదరాబాద్,ఏప్రిల్1 హైదరాబాద్ నగరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో కల్తీ మాంసం ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గోల్కొండ టాస్క్‌ఫోర్స్, హెచ్–ఫాస్ట్, జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళ్‌హాట్‌లోని గోదాములపై దాడులు నిర్వహించగా, నిల్వ ఉంచిన భారీ మొత్తంలో ఈ కుళ్లిన మాంసం బయటపడింది.ఈ దందా వెనుక అఫ్రోజ్ అనే వ్యక్తి కీలలక సూత్రదారిగా వ్యవహరిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడు జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి చనిపోయిన మేకలను తక్కువ ధరకు తెప్పించి, ఇక్కడ నిల్వచేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కుళ్లిన మాంసాన్ని నగరంలోని వివిధ హోటళ్లు, బిర్యానీ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అఫ్రోజ్‌తో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఈ ఘటనలో సదరు గోదాములను సీజ్ చేసిన అధికారులు.. నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నగరంలో వరుసగా బయటపడుతున్న ఇలాంటి కల్తీ దందాల పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బయట ఆహారం తినేటప్పుడు, మాంసం కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## అమరావతిపై చర్చలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

- నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఎంపిలు
- తెలంగాణ విభజన హామీలు నెరవేర్చాలన్న ఎంపి వంశీ



న్యూఢిల్లీ,ఏప్రిల్1ఏపీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సందర్భంగా లోక్ సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమాకారులను కాంగ్రెస్ కాల్చిచంపిందని వ్యాఖ్యానించారు. చివరి దశ ఉద్యమంలో కూడా 1200 మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని సాధించుకున్నారన్న కిషన్ రెడ్డి.. సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ కల సాకారమైందన్నారు. అయితే గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని ఆరోపించారు. ఏపీలో ఏడు ఎయిర్ పోర్టులు ఉంటే.. తెలంగాణలో ఒక్కటే ఎయిర్ పోర్టు ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహార శైలితోనే తెలంగాణకు ఎయిర్ పోర్టులు రాలేదన్నారు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధిలో ముందుకెళ్లాలని సూచించారు. అన్నదమ్ముల్లాగా అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. మోడీ అందిస్తున్న చేయత వల్ల తెలంగాణలో రైలు, రోడ్ల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీలు అభ్యంతర తెలిపారు. కిషన్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలన్నారు. బీజేపీ ఇచ్చిన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ తెలంగాణకు కేంద్రం బకాయిలు చెల్లించాలనన్నారు. ఏపీ చేపట్టిన బనకచర్లతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తెలంగాణకు రావాల్సిన 200 టీఎంసీల నీళ్లు ఏపీ డైవర్ట్ చేస్తుందని ఆరోపించారు. బనకచర్లతో వందలాది ఎకరాలు నీట మునుగుతదన్నారు. తెలంగాణ కష్టాల మీద ప్రధాని మోదీ దృష్టిపెట్టాలన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్‌పోర్టు మంజూరు చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు కోసం రిక్వెస్ట్ చేశామన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అంతర్గాం మండల కేంద్రంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం

కోసం 591 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక అందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ ఎయిర్ పోర్టు నిర్మాణం సాధ్యమవుతుందా అనే విషయమై ప్రీ ఫిజిబులిటీ స్టడీ చేసేందుకు రూ.40.53 లక్షల ఫీజును ఎయిర్? పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు చెల్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్? సెక్రటరీ వికాస్? రాజ్ గతేడాదిలో ఉత్తర్వులు జారీ చేశారు.

## అమరావతి బిల్లును స్వాగతించిన మంత్రి పొన్నం

### తెలంగాణ హామీలు అమలు చేయాలని డిమాండ్

హైదరాబాద్,ఏప్రిల్1: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపారు. రాజధాని నిర్మాణం ద్వారా ఎపి పురోగమించాలని ఆకాంక్షించారు. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం వంటి హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు.

## సోషల్ మీడియా వేదికగా వ్యతిరేక పోస్టులపై ఆంక్షలు

### బిల్లు తీసుకు రాబోతున్న కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,ఏప్రిల్1 సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే.. ఇకపై చర్యలు తీసుకునేందుకు కేంద్రం సమాయత్తమవుతోంది. అలాంటి పోస్టులు పెట్టే వారికి నేరుగా కేంద్రం నోటీసులు జారీ చేయనుంది. అలాగే ఆ పోస్ట్‌ను షేర్ చేసే వారిపై సైతం కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపక్రమిస్తోంది. అందుకోసం దేశ భద్రత పేరిటి కొత్త ప్రతిపాదనలను కేంద్రం తీసుకు వస్తుంది. అందుకోసం ఐటీ రూల్స్ సవరణకు కేంద్రం ఇప్పటికే సిద్ధమైంది. దాంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై సోషల్‌మీడియా ఖాతాలో ఏదైనా వ్యతిరేక పోస్టు పెడితే ఇక చట్ట పరమైన శిక్షలు తప్పవు.ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియా వేదికల ద్వారా ఇకపై ఏదైనా పోస్ట్ చేస్తే, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖల నుంచి నోటీసులు అందుకునే అవకాశం ఉంది. ఇక ఆన్‌లైన్ వేదికలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే యూజర్లు, కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లను సైతం న్యూస్ పబ్లిషర్లుగానే ఇకపై కేంద్రం చూడబోతున్నదన్నది స్పష్టం కానుంది.మైనా అభ్యంతరకర పోస్టులు పెడితే.. నేరుగా యూజర్లకే నోటీసులు పంపాలనే సమాలోచన కేంద్రం చేస్తోంది. ఈ మేరకు ఐటీ నిబంధనలతోపాటు 2021లో కొన్ని సవరణలు ప్రతిపాదిస్తూ సోమవారం కేంద్రం ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది.

# ఢిల్లీ బోణీ.. లక్నోపై ఘన విజయం

### సమీర్ అజేయ అర్ధ సెంచరీతో విజృంభణ

### రాణించిన ఎంగ్డీ,నటరాజన్

లక్నో : ఐపీఎల్‌లో ఢిల్లీ బోణీ కొట్టింది. బుధవారం లక్నోతో జరిగిన పోరులో ఢిల్లీ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 142 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేసింది. సమీర్ రిజ్వి(47 బంతుల్లో 70 నాటౌట్, 5ఫోర్లు, 4సిక్స్‌లు) అజేయ అర్ధసెంచరీతో అదరగొట్టగా, స్టబ్స్(32 బంతుల్లో 39 నాటౌట్) సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ప్రిన్స్ యాదవ్(2/20) రెండు వికెట్లు తీశాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో.. క్యాపిటల్స్ బౌలర్ల ధాటికి 18.4 ఓవర్లలో 141 రన్స్‌కే కుప్పకూలింది. అబ్దుల్ సమద్ (25 బంతుల్లో 36, 3 ఫోర్లు, 1 సిక్స్), మిచెల్ మార్ష్ (28 బంతుల్లో 35, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) మినహా మిగిలినవారంతా విఫలమయ్యారు. ఢిల్లీ బౌలర్లలో ఎంగిడి (3/27), నటరాజన్ (3/29) తలా మూడు వికెట్లు పడగొట్టగా స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ (2/31) రెండు వికెట్లు తీశాడు.

### జెయింట్స్ తడబాటు

బౌలర్లకు సహకరించే లక్నో పిచ్‌పై టాస్ గెలవగానే అక్షర్ మరో ఆలోచన లేకుండా బౌలింగ్ ఎంచుకోగా అతడి నిర్ణయాన్ని సరైనదే అని నిరూపిస్తూ క్యాపిటల్స్ బౌలర్లు ఆరంభం నుంచే కట్టుదిట్టంగా బంతులేశారు. గత సీజన్‌లో మార్ష్‌కు అండగా రాణించిన ఓపెనర్ మార్క్‌రమ్‌ను కాదని బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చిన కెప్టెన్ రిషభ్ పంత్ (7).. రెండో ఓవర్లోనే దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. అక్షర్ వేసిన పవర్ ప్లే ఆఖరి ఓవర్లో లాంగాన్ మీదుగా సిక్స్ కొట్టిన మార్క్మ్ (11) తర్వాతి బంతికే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తర్వాత నటరాజన్.. బదోనిని ఔట్ చేయగా ఎంగిడి, ప్రమాదకర పూరన్ (8)ను బౌల్డ్ చేశాడు. టాపార్డర్ విఫలమవుతున్నా అడపాదడపా షాట్లు ఆడిన మార్ష్.. కుల్‌దీప్ ఓవర్లో లాంగాఫ్ మీదుగా భారీ షాట్ ఆడబోయి స్టబ్స్ చేతికి చిక్కడంతో లక్నో కష్టాలు మరింత రెట్టింపయ్యాయి. 10 ఓవర్లకు ఆ జట్టు చేసింది 80/5 పరుగులే. ఈ క్రమంలో సమద్ కాస్త ప్రతిఘటించి వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేశాడు. ముకుల్ (14), షాబాజ్ (15లి)తో కలిసి ఆ జట్టుకు విలువైన పరుగులు జతచేశాడు. కానీ నటరాజన్ తన ఆఖరి ఓవర్లో సమద్‌ను ఔట్ చేయడంతో లక్నో ఇన్నింగ్స్ ముగియడానికి పెద్దగా టైమ్ పట్టలేదు. 4 పరుగుల వ్యవధిలో ఆ జట్టు చివరి నాలుగు వికెట్లను కోల్పోయి ఆలౌట్ అయింది.




### రిజ్వి, స్టబ్స్ విజృంభణ

26/4. స్వల్ప ఛేదనలో 4 ఓవర్లకు ఢిల్లీ స్కోరిది. లక్ష్యం చిన్నదే అయినా ఆ జట్టు ఛేదన కష్టంగానే సాగింది. పటిష్టమైన బౌలింగ్ లైనప్‌నకు తోడు పిచ్ సహకరిస్తుండటంతో లక్నో బౌలర్లు పవర్ ప్లేలో క్యాపిటల్స్ బ్యాటర్లకు చుక్కలు చూపించి టాపార్డర్‌ను పెవిలియన్‌కు పంపారు. తొలి బంతికి రాహుల్‌ను షమీ డకౌట్ చేయగా రెండు బౌండరీలు ఓ సిక్స్ కొట్టిన నితీశ్ రాణా (15)ను మోహ్సిన్ ఖాన్ పెవిలియన్‌కు పంపాడు. తర్వాతి ఓవర్లో ప్రిన్స్ యాదవ్.. ఈ లీగ్‌లో అరంగేట్రం చేసిన లంక ఓపెనర్ పతుమ్ నిస్సంక (1)తో పాటు అక్షర్ పటేల్‌నూ ఔట్ చేయడంతో ఢిల్లీ ఆత్మరక్షణలో పడింది. ఈ క్రమంలో రిజ్వి, స్టబ్స్ వికెట్లను కాపాడుకునేందుకు ప్రాధాన్యమిచ్చారు. క్రీజులో కుదురుకున్నాక షాబాజ్ పదో ఓవర్లో రిజ్వి.. 3 ఫోర్లతో 16 రన్స్ రాబట్టాడు. మార్క్మ్ 14వ ఓవర్లో 6, 4తో 37 బంతుల్లో అతడి అర్ధ శతకం పూర్తయింది. ఆఖరి 6 ఓవర్లలో క్యాపిటల్స్ విజయానికి 36 పరుగులు అవసరం కాగా...రిజ్వి ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మోహిసిన్ వేసిన 16వ ఓవర్‌లో ఓ ఫోర్, సిక్స్‌తో రిజ్వి 13పరుగులు పిండుకోవడంతో గెలుపు సమీకరణం కాస్తా 24 బంతుల్లో 16కు చేరింది. అప్పటి వరకు పొదుపు బౌలింగ్ చేసిన మోహిసిన్ అదే ఒరవడి కొనసాగించలేకపోయాడు. ఆఖర్లో సమద్ బౌలింగ్‌లో సిక్స్‌తో రిజ్వి..ఢిల్లీకి విజయాన్ని కట్టబెట్టాడు.

## బిజీ షెడ్యూల్ వల్లనే డ్రాగన్‌లో నటించలేకపోయా

### మలయాళ నటుడు టొవినో థామస్ వెల్లడి



టాలీవుడ్ హీరో ఎన్టీఆర్– కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ఓ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ని చిత్ర బృందం ఎంపిక చేయనున్నట్లు ఇటీవల వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై టొవినో స్పందించారు. తన కొత్త సినిమా 'పళ్లిచట్టంబి' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో క్లారిటీ ఇచ్చారు. మలయాళంలో వేరే సినిమాలు చేస్తుండటంతో.. డేట్స్ సర్దుబాటు కాక 'డ్రాగన్'లో నటించట్లేదని తెలిపారు. ' తెలుగు సినిమాల్లో నటించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. మలయాళంలో వర్కింగ్ కల్చర్ టాలీవుడ్‌కు భిన్నంగా ఉంటుంది. తక్కువ సమయంలోనే షూటింగ్ పూర్తి చేస్తాం. తెలుగు చిత్రాల షూటింగ్ షెడ్యూల్స్ ఎక్కువ ఉంటాయి. పైగా ఒకేసారి రెండు/మూడు చిత్రాల్లో నటించడం నాకు ఇష్టం ఉండదు. ఒక సినిమా పూర్తయ్యాకే మరో సినిమా చేస్తుంటా. ఒకవేళ నేను టాలీవుడ్‌లో ఓ పెద్ద సినిమాలో నటిస్తే.. నేను అంగీకరించిన మూడు/నాలుగు మలయాళ చిత్రాలపై ప్రభావం పడుతుంది. అందుకే తెలుగు సినిమాల్లో నటించలేకపోతున్నా' అని వివరించారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహించిన 'పళ్లిచట్టంబి' ఏప్రిల్ 10న తెలుగులోనూ విడుదల కానుంది.




## 10న వస్తున్న లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ


తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ సినిమాలో టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే సెన్సార్ పనులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, అనేక వాయిదాల తర్వాత ఏప్రిల్ 10న తమిళంతో పాటు తెలుగులోనూ గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగులో టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ విషయానికి వస్తే.. ఇది 2040వ సంవత్సరం నేపథ్యంలో సాగే ఒక ఆసక్తికరమైన ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ డ్రామాగా కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలోని ఇన్‌స్టంట్ రిలేషన్ షిప్స్‌ను ఇష్టపడని హీరో(ప్రదీప్ రంగనాథన్) హీరోయిన్ (కృతి శెట్టి), పాతకాలం నాటి స్వచ్ఛమైన ప్రేమను కోరుకుంటారు. అయితే వీరి ప్రేమకథకు ఎస్. జే సూర్య ఎలా అడ్డుపడతాడు. ఎస్. జే సూర్య నడుపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సంస్థ ఉద్దేశ్యం ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇందులో ప్రేమ గురించే కాకుండా 2040లో ఏం మార్పులు రాబోతున్నాయి అనే చిన్న చిన్న విషయాలను కూడా చాలా చక్కగా చూపించారు మేకర్స్. యోగి బాబు, సీమన్, గౌరీ కిషన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నఈ చిత్రాన్ని లేడీ సూపర్ స్టార్ నయనతారతో కలిసి ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మించారు.

## ఐపీఎల్‌లో విషాదం...

### ముంబై హోటల్‌లో బ్రిటిష్ ఇంజనీర్ అనుమానాస్పద మృతి..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ కొనసాగుతుం డగా బ్రాడ్‌కాస్ట్ బృందంలో తీవ్ర విషాదం నెలకొంది. బీసీసీఐతో కలిసి పని చేస్తున్న 76 ఏళ్ల బ్రిటిష్ బ్రాడ్‌కాస్ట్ ఇంజనీర్ ఇయాన్ విలియం లాంగ్‌ఫోర్డ్ మంగళవారం ముంబైలో మరణించారు. దక్షిణ ముంబైలోని ఒక ప్రముఖ హోటల్ గదిలో ఆయన అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని హోటల్ యాజమాన్యం గుర్తించింది. వెంటనే ఆయనను బాంబే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ విషాద వార్తపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. "మా బ్రాడ్‌కాస్ట్ ఆపరేషన్స్‌లో అంతర్భాగంగా ఉంటూ ఎంతో నిబద్ధతతో పనిచేసిన ఇయాన్ విలియం లాంగ్‌ఫోర్డ్ అకాల మరణం మా అందరినీ కలచివేసింది. ఈ కష్టకాలంలో ఆయన కుటుంబానికి, స్నేహితులకు మా అండదండలు ఉంటాయి. లాంగ్‌ఫోర్డ్ కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి ఐపీఎల్ కట్టుబడి ఉంది. ఐపీఎల్ నిర్వహణలో పాలుపంచుకుంటున్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం, భద్రత మాకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలు" అని ఐపీఎల్ అధికారిక ప్రకటనలో పేర్కొంది. పోలీసుల సమాచారం ప్రకారం.. లాంగ్‌ఫోర్డ్ మార్చి 24 నుండి ముంబైలోని ట్రైడెంట్ హోటల్‌లో స్టే చేస్తున్నారు. ఆదివారం ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్ ముగిసిన తర్వాత ఆయన తన గదికి చేరుకున్నారు. సోమవారం ఉదయం హోటల్ రిసెప్షనిస్ట్ ఆయన గదికి ఫోన్ చేయగా ఎలాంటి స్పందన రాలేదు. అనుమానం వచ్చిన హోటల్ సిబ్బంది గది వద్దకు వెళ్లి డోర్ కొట్టినా లోపల నుండి సమాధానం లేకపోవడంతో మాస్టర్ కీ ఉపయోగించి తలుపులు తెరిచారు. అప్పటికే లాంగ్‌ఫోర్డ్ నేలపై పడి ఉండటాన్ని గమనించిన సిబ్బంది హోటల్ ఇన్–హౌస్ డాక్టరుకు సమాచారం అందించారు. అనంతరం ఆసుపత్రికి తరలించగా ఆయన మరణించినట్లు తెలిసింది.మెరైన్ డ్రైవ్ పోలీస్ స్టేషన్ అధికారులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్ట్‌మార్టం నివేదికలో ఎలాంటి అనుమానాస్పద అంశాలు కనిపించలేదని ప్రాథమికంగా తెలిసింది. ప్రస్తుతం దీనిని అసహజ మరణంగా నమోదు చేసుకున్న పోలీసులు లోతైన విచారణ జరుపుతున్నారు. లాంగ్‌ఫోర్డ్ ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసార విభాగానికి సాంకేతిక సహకారం అందించడానికి ముంబై వచ్చారు. సుదీర్ఘ కాలంగా బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ రంగంలో అనుభవం ఉన్న ఆయన మృతి పట్ల క్రికెట్ వర్గాలు సంతాపం వ్యక్తం చేస్తున్నాయి.

## 3కోట్ల ఫుట్‌ఫాల్స్ దాటేసిన దురంధర్-2




రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. వసూళ్లలోనే కాకుండా, థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య (ఫుట్‌ఫాల్స్) విషయంలో కూడా ఈ సినిమా బాలీవుడ్‌లో సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో 3 కోట్ల ఫుట్‌ఫాల్స్‌ను దాటేసింది. కరోనా తర్వాత ఈ ఘనత సాధించిన ఆరో హిందీ చిత్రంగా 'ధురంధర్ 2' నిలిచింది. గతంలో 'గదర్ 2', 'జవాన్', స్త్రీ 2, ఛావా, 'ధురంధర్' మొదటి భాగం మాత్రమే ఈ మార్కును చేరుకున్నాయి. ప్రస్తుతం హిందీ వెర్షన్లలో అత్యధిక ఫుట్‌ఫాల్స్ సాధించిన చిత్రంగా 'పుష్ప 2' (దాదాపు 4 కోట్లు) కొనసాగుతోంది. అయితే, 'ధురంధర్: ది రివెంజ్' హవా చూస్తుంటే.. ఫుల్ రన్ ముగిసే సమయానికి అన్ని భాషల్లో కలిపి 5 కోట్ల ఫుట్‌ఫాల్స్‌ను సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఈ రెండు భాగాలు కలిపి మొత్తం 8 కోట్లకు పైగా టికెట్లు అమ్ముడవడం అనేది భారతీయ సినిమా చరిత్రలో ఒక అసాధారణమైన విజయంగా రికార్డు సృష్టించనుంది. కలెక్షన్ల పరంగా 'ధురంధర్ 2' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన 13వ రోజు కూడా ఈ చిత్రం అద్భుతమైన వసూళ్లను సాధించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా రూ.1400 కోట్ల మార్కును దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా చరిత్ర సృష్టించింది. భారతదేశంలో ఈ సినిమా ఇప్పటివరకు రూ.899 కోట్ల నెట్ వసూళ్లను సాధించగా, బుధవారం మార్నింగ్ షోలతో రూ.900 కోట్ల మైలురాయిని చేరుకుంది. రెండో వీకెండ్‌లో రూ.170 కోట్లు వసూలుచేయడంతో భారతీయ సినిమా చరిత్రలోనే అత్యధిక రెండో వారాంతపు వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది.

## రెండు భాగాలు కలిపి దురందర్ విడుదల

### 7.5 గంటల రన్‌టైమ్ అంటూ సోషల్ మీడియా పుకార్లు




రణ్‌వీర్ సింగ్ హీరోగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ స్పై యాక్షన్ సిరీస్ 'ధురంధర్' గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక సంచలన వార్త వైరల్ అవుతోంది. బాక్సాఫీస్ వద్ద వేల కోట్ల రూపాయల వసూళ్లతో ప్రభంజనం సృష్టించిన 'ధురంధర్' (పార్ట్ 1), ఇటీవల విడుదలైన 'ధురంధర్: ది రివెంజ్' (పార్ట్ 2) చిత్రాలను కలిపి ఒకే భాగంగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఎడిటింగ్‌లో తొలగించిన కీలక సన్నివేశాలతో పాటు పూర్తి నిడివి గల యాక్షన్ సీక్వెన్స్‌లను జోడించి ఏకంగా 7 గంటల 30 నిమిషాల సుదీర్ఘమైన ఎక్స్‌టెండెడ్ డైరెక్టర్స్ కట్ వెర్షన్‌గా దీనిని సిద్ధం చేస్తున్నారట. హాలీవుడ్ మార్వెల్ లేదా డీసీ సినిమాలకు ఇలాంటి భారీ డైరెక్టర్స్ కట్స్ రావడం మనం చూశాం కానీ, ఒక భారతీయ సినిమాకు ఈ స్థాయిలో 7.5 గంటల సుదీర్ఘమైన స్పెషల్ స్క్రీనింగ్ ప్లాన్ చేయడం ఇదే మొదటిసారి కానుంది. ఈ భారీ విజువల్ వండర్‌ను కేవలం ప్రీమియం థియేటర్ స్క్రీన్లలో మాత్రమే ప్రదర్శించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఏప్రిల్ 5 నుంచి ఈ వెర్షన్‌ను థియేటర్‌లలో విడుదల చేయబోతున్నట్లు సమాచారం. అయితే ఈ వెర్షన్‌పై చిత్ర బృందం నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609